భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

ANDHRA PATRIKA
Regd No. H/HD. 231
పరుగు

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆంగ్రేజీ దినపత్రిక

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 77 సంచిక:18 | హైదరాబాదు గురువారం 19-4-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు



సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో తెలుగుగంగపై సమావేశమైన శాసనసభాపక్షనాయకులు.

కృష్ణామిగులుజలాలపంపిణీకల్ల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

కృష్ణానది మిగులు జలాల పంపిణీ ఈ దశలో జరిగే ప్రసక్తిలేదని లోగడ తాము చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి డా. మర్రిచెన్నారెడ్డి ప్రకటించారు. తెలుగుగంగ ప్రాజెక్టు గురించి బుధవారంనాడు అఖిలపక్ష నాయకులతో జరిపిన సమావేశం అనంతరం విలేకరుల ప్రశ్నలకు ఈ విషయం చెప్పారు.

కృష్ణా మిగుల జలాలు, తెలుగుగంగ ప్రాజెక్టు గురించి అన్ని అంశాలగురించి శాసనసభాపతి వివిధ పార్టీల నాయకులతో సమీక్షించామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రుల సమావేశానికి వెళ్లాలని నిర్ణయించుకున్న తర్వాత అఖిలపక్ష సమావేశం పిలవడంపట్ల అసమ్మతిని తెలిపామని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు చెప్పిన విషయం గురించి ప్రశ్నించగా ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇటువంటి ప్రశ్నలు అడగకూడదని అన్నారు. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. ప్రతిదీ అడిగి చేయాలా ఇటువంటి అభిప్రాయాలను నేను బలపరచను అని ఆయన అన్నారు. మిగుల జలాలపై ప్రభుత్వ వైఖరి ఏమిటో సమావేశంలో తెలిపారా అని మరొక విలేకరి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి మళ్లీ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఇటువంటి ప్రశ్నలు అడగరాదని అన్నారు. తాను అందరితో సత్సంబంధాలు కలిగి ఉండాలని అనుకుంటానని తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు మీద చర్చించామని అన్నారు.

ముఖ్యమంత్రి జరిపిన ఈ సమావేశానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు, శ్రీ ముద్దు కృష్ణమనాయుడు, ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్య, కాంగ్రెస్ తరఫున శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి, శ్రీ శేషశయనరెడ్డి, శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి, శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, సి.పి.ఎం. నాయకుడు శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు, బి.జె.పి. నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావు, జనతా నాయకుడు శ్రీ సరిపిరెడ్డి, ఎం.సి.పి.ఐ. నాయకుడు శ్రీ ఎం. ఓంకార్, అధికారులుహాజరయ్యారు.

మిగుల జలాల అధికారం మనదే

అంతకుముందు శ్రీ ఎన్.టి. రామారావు విలేకరులతో మాట్లాడుతూ 21 వ తేది ముఖ్యమంత్రుల సమావేశానికి, హాజరవుతామని ముందుగా ప్రకటించడమేకాక తమ ప్రభుత్వం లోగడ అంగీకరించని విధానాన్ని కూడా అంగీకరించి వెళుతుండడంపట్ల సమావేశంలో అసమ్మతిని తెలిపామని అన్నారు.

బచావత్ తీర్పు ప్రకారం దానికి

(మిగతా 2వ పేజీలో)

ఏకనూరుహత్యలపై సిబిసిఐడి దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

కృష్ణాజిల్లా ఏకనూరు గ్రామంలో జరిగిన అయిదుగురు కాంగ్రెస్ కార్యకర్తల హత్య కేసు సి.బి.సి.ఐ.డి దర్యాప్తు చేస్తుందని, మారణాయుధాల, పేలుడు పదార్థాల స్వాధీనం కోసం ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక తనిఖీ బృందాలచే పెద్ద ఎత్తున సోదా చేయిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి తెలిపారు.

శాసనసభలో 304వ నిబంధన క్రింద శ్రీమతి వంగవీటి రత్నకుమారి, సర్వశ్రీ వంగవీటి రంగా, తలపతిరావు, వేదవ్యాస్, బాబు ప్రభృతులు ఈ విషయాన్ని లేవనెత్తినప్పుడు శ్రీ సమరసింహారెడ్డి పై విషయాన్ని తెలిపారు. ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు రెండు సందర్భాలలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ సభ్యుల నడుమ వాగ్వివాదం జరిగింది. సభలో ఉద్రిక్తత ఏర్పడకముందే ఉపసభాపతి శ్రీ అలపాటి ధర్మారావు జోక్యం చేసి సభ్యులను సమాధానపరిచారు.

అవనిగడ్డ నుమీపంలోని ఏకనూరు గ్రామంలో కాపుకులస్థులు అధికంగా వున్నారనీ, చాలా కాలంగా ఇక్కడ రెండు వర్గాలనడుమ వైషమ్యాలు వున్నాయనీ ఒక వర్గానికి గ్రామమున్సిఫ్, మరోవర్గానికి గ్రామసర్పంచ్ అధిపత్యం చెలాయిస్తున్నారని శ్రీ సమరసింహారెడ్డి తెలిపారు.

1983లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక రాజకీయపరమైన మద్దతు పొందటానికి గ్రామ మున్సిఫ్‌వర్గం ఆ పార్టీలో చేరిందనీ, 1989 డిసెంబర్ 6న కాంగ్రెస్‌కు చెందిన శ్రీ రామరత్న వరప్రసాద్ వర్గం తెలుగుదేశానికి చెందిన తుంగల వీరరాఘవయ్య, శ్రీ తుంగల శివరామకృష్ణయ్యలను హత్య చేశారనీ, ఈ హత్య కేసులో ఇటీవల హతులైన అయిదుగురు వ్యక్తులు నిందితులని మంత్రి వివరించారు. ఈ అయిదుగురు వ్యక్తులు గత 5వ తేదీన షరతులతో బెయిల్‌ను సడలించటంతో ఏకనూరు గ్రామానికి వచ్చారనీ, 16వ తేదీన సుమారు 7 గంటలకు కాలకృత్యాలు తీర్చుకోవటానికి వెళ్ళినప్పుడు వారిపై దుండగులు బాంబులు విసిరి ముగ్గురి తలలునరికి, తలలు తీసికొని పారిపోయారని ఆయన పేర్కొన్నారు. నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోగా, మరో వ్యక్తి మచిలీపట్నం ఆసుపత్రిలో చనిపోయారని మంత్రి పేర్కొన్నారు. ఈ హత్యకు సంబంధించి భారత శిక్షాస్మృతి 149వ సెక్షన్‌తో పాటు 147, 148, 302 సెక్షన్ల క్రింద మూడు కేసులు నమోదు చేయటం జరిగిందనీ, ఆ గ్రామంలో పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేయటమే కాక ఒక కంపెనీ సాయుధపోలీసులను కూడా వుంచామని మంత్రి చెప్పారు.

అంతకుముందు ఈ విషయాన్ని గూర్చి శ్రీమతి వంగవీటి రత్నకుమారి మాట్లాడుతూ దుండగులు నరరూపరాక్షసులుగా వ్యవహరించి తలలు నరికి తీసికొని పోయారనీ, కేవలం పోలీసుల నిర్లక్ష్యంవల్లే ఈ హత్యలు జరిగాయని ఆరోపించారు. ఇక ముందు ప్రభుత్వం ఇలాటి హత్యలు జరగకుండా తగిన చర్యలు తీసికోవాలని ఆమె కోరారు. ఈ హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు విజయవాడ నుంచి సరఫరా అయ్యాయనీ, విజయవాడలో ఈ దురాగతాలను అరికట్టకపోతే విజయవాడ మరో పంజాబ్‌గా మారుతుందని శ్రీమతి రత్నకుమారి హెచ్చరించారు.

"1983 లో రంగాగారి హత్యకుముందు

(మిగతా 2వ పేజీలో)

నన్నపనేని భర్తకు సర్వీస్‌కమిషన్ సభ్యునిహోదా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

శాసనసభలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఉన్న శ్రీమతి నన్నపనేని రాజకుమారి భర్త శ్రీ నన్నపనేని ముకుందరావును ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ప్రభుత్వం నియమించనున్నట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

శ్రీ ముకుందరావు తెనాలి కళాశాలలో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

కాంగ్రెస్(ఐ) పార్టీలోను, ప్రభుత్వంలోను ఉన్నతపదవులను అలంకరించిన వారి బంధువులకు వివిధ పోస్టులలో ఇటీవలి కాలంలో నియామకాలు జరగడంపట్ల కాంగ్రెస్(ఐ) పార్టీలో రాజకీయ అసంతృప్తి పెల్లుబికే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్(ఐ) పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

8శాఖలపద్దులుఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

బుధవారం సాయంత్రం జరిగిన రాష్ట్ర శాసనసభ సమావేశంలో ఎనిమిది శాఖల బడ్జెట్ పద్దులను ఆయాశాఖల మంత్రులు ప్రతిపాదించారు.

సర్వే గణాంకాలకింద 6 కోట్ల 89 లక్షల 63 వేల వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి తరఫున రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె.రోశయ్య ప్రతిపాదించగా, లఘ్కారిపాలన కింద 77,95,52,000 రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీ ముద్రగడపద్మనాభం ప్రతిపాదించారు. వాణిజ్య పన్నుల పరిపాలన కింద 73,84,35,000 రూపాయలు, మృతసంబంధ, దేవాదాయాల పరిపాలన కింద 2,90,17,000 రూపాయలు వార్షికబడ్జెట్‌ను రాష్ట్ర దేవాదాయ, వాణిజ్య పన్నులశాఖా మంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి సభలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ, జిల్లా పాలనకు 98,96,78,000, స్టాంపులు రిజిస్ట్రేషన్ పద్దుక్రింద 11,60,18,000, సహాయం, పునరావాసానికి 4,70,95,000 ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడుచేసే సహాయానికిగానూ 22,64,09,000లను రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టారు.

మే 1 న 'దళ్' అధ్యక్షుని ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 18:

జనతాదళ్ తాత్కాలిక అధ్యక్షుడ్ని మే 1న ఎన్నుకుంటుందని పార్టీ అధికారప్రతినిధి ప్రధానకార్యదర్శి శ్రీ జైపాల్ రెడ్డి బుధవారంనాడు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే ఈ ఎన్నిక రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. ఈ నెల 23న నామినేషన్ల ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 24న నామినేషన్లకు తుదిగడువు. ప్రస్తుత జనతాదళ్ ఎం.పి.లు శాసనసభ్యులు అసెంబ్లీ, లోక్‌సభలకు పార్టీ అభ్యర్థులుగా పోటీచేసిన వారితోకూడిన ఎలక్టోరల్ కాలేజి తాత్కాలిక అధ్యక్షుడిని ఎన్నుకొంటుంది.

జూన్ నెలాఖరు నాటికి విశాఖఉక్కుకుఏలేరునీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

విశాఖపట్నం ఉక్కుకర్మాగారానికి ఏలేరు రిజర్వాయర్ నుంచి ఈ సంవత్సరం జూన్ నెలాఖరుకు నీరును సరఫరా చేస్తామని పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ ఆర్. వెంగారెడ్డి బుధవారం శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వై.రామకృష్ణుడు అడిగిన ప్రధానప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పిన అనంతరం ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ప్రస్తుతం తాండవ రిజర్వాయర్‌నుంచి తాత్కాలికంగా నీరును మళ్లించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు.

తాండవ నది ఆయకట్టు ప్రాంతంలో 51 వేల 445 ఎకరాలకు ఖరీఫ్ పంటకు నీరు అందిస్తున్నామని నీరు లభ్యతను బట్టి రబీ పంటకు నీరును అందిస్తున్నామని శ్రీయుతులు చిక్కాల రామచంద్రారావు, ఎస్.సత్యనారాయణ (తె.దే) ప్రభృతులు అడిగిన అనుబంధ ప్రశ్నకు

(మిగతా 2వ పేజీలో)

మళ్ళీవిమర్శలముళ్ళకంపలోరాజీవ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ(ఎఐసిసి)లో ఇటీవల మార్పులు చేసినందుకుగాను శ్రీ రాజీవ్‌గాంధీ పార్టీ సహచరుల విమర్శలకు మరొకసారి గురయ్యారు. కేంద్రంలో, పలురాష్ట్రాల్లో పార్టీ ఓటమి చవిచూసినందుకుగల కారణాలపై సీనియర్ పార్టీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయలేదనే విమర్శతోపాటు కొత్తగా ఎఐసిసిలో మార్పులపట్ల పార్టీ సభ్యులు విమర్శలు కురిపిస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ చైతన్యవేదిక (కాంగ్రెస్ ఫోరం ఫర్ ఏక్షన్)తో సంబంధంలేని పార్టీ వ్యక్తులు కూడా ఈ కొత్త కార్యదర్శివర్గం గురించి విమర్శిస్తున్నారని లోక్‌సభకు రెండుసార్లు స్పీకర్‌గావున్న వ్యక్తిని ఎఐసిసి కార్యదర్శిగా నియమించాల్సిన అవసరం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ ఓటమిపై సమావేశం ఏర్పాటు చేయకపోవడానికి కారణం శ్రీ రాజీవ్ రేస్‌కోర్సు రోడ్డులో నివశిస్తున్న కాలంలోనే శ్రీ బూటాసింగ్ ఇచ్చిన సలహాను పాటించడమే అని చెప్తున్నారు. సమావేశం ఏర్పాటుచేస్తే నాయకత్వాన్ని బహిరంగంగా విమర్శిస్తారని, ఇది మరింతగా ప్రచారమయి ఇప్పటికే దెబ్బతిన్న ప్రతిష్ఠ మరింత దిగజారుతుందని ఆయన అన్నారు. 1977లో కాంగ్రెస్ ఓటమి తరువాత కూడా శ్రీమతి ఇందిరాగాంధీ ఇటువంటి విమర్శలకు గురయ్యారు.

ఈ సలహానమనరించే శ్రీ గాంధీ కావాలనే పార్టీ సమావేశం ఏర్పాటుచేయలేదు. సమావేశం ఏర్పాటుచేయాలని మాజీ మంత్రులు లేఖలు వ్రాసినా శ్రీ రాజీవ్ మిన్నకుండిపోయారు. రెండు నెలల క్రితం వారు లేఖలు వ్రాశారు. తనకు వ్యతిరేకంగా ప్రతిష్టంభం ఏర్పడేందుకు ఆయన సుముఖంగా లేరు.

పార్టీ సంస్థాగత ఎన్నికలు జరపాలని, ధరల పెరుగుదలపై జాతీయస్థాయిలో అసమ్మతి తెలపాలని శ్రీ రాజీవ్‌గాంధీ నిర్ణయించడం అసమ్మతి ఉద్దేశ్యాలను దారిమళ్ళించాలని చేసే ప్రయత్నమే అని వారు అంటున్నారు.

ఇదిలావుండగా కొత్తగా ఏర్పాటయిన కాంగ్రెస్ చైతన్యవేదికలో మరి కొంతమంది చేరే అవకాశాలు లేక పోలేదు. ప్రస్తుతం ఎం.పి. శ్రీ బాలాసాహెబ్ విఖ్యేపాటిల్ దీని కన్వీనర్. శ్రీ నావల్ కిషోర్ శర్మ, శ్రీ జితేంద్ర ప్రసాద్, ఇద్దరు మాజీ ఎఐసిసి కార్యదర్శులు శ్రీ పై.ఎస్.మహాజన్, శ్రీ హెచ్.ఎస్.మెహతా, శ్రీ శ్యాం నందన్ మిశ్రా తదితరులు ఇందులో సభ్యులు.

చైతన్యవేదిక ఏర్పాటుకు ప్రతిస్పందిస్తూ ఎఐసిసి, సంస్థాగత ఎన్నికలు జరపాలని తాము నిర్ణయించిన వాటినే కొత్త వేదిక డిమాండ్ చేస్తున్నదని పేర్కొంది.

అయితే వేదిక మరికొన్ని అంశాలనుకూడా చేపడుతోంది. సంస్థాగత ఎన్నికలు జరిపే విధానాన్ని కూడా వేదిక పేర్కొంటోంది. శ్రీ రాజీవ్‌గాంధి "అనుచరగణం" వల్లనే పార్టీ ఓటమి చెందినదని, పార్టీ నైతిక అధికారాన్ని నెలబెట్టాలని వేదిక అంటోంది. వివిధస్థాయిలో తప్పులను గుర్తించి, బాధ్యులను గుర్తించాలని కోరుతోంది.

వేదిక సభ్యులు కొందరు ఇప్పటికే బహిరంగంగా శ్రీ రాజీవ్‌ను విమర్శిస్తున్నారు. శ్రీ రాజీవ్ అధికారం నుండి దిగాలని వారు ఇప్పటికే కోరడంలేదుకాని వారి పోరాటానికి బలం చేకూరితే దీనిని కూడా వారు కోరవచ్చు అనుచరగణంపై

(మిగతా 2వ పేజీలో)

దేవీలేఖపై దుమారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఉపప్రధాని శ్రీ దేవీలాల్ వ్రాసినట్లు పేర్కొంటున్న ఒక ఉత్తరంపై లోక్‌సభలో బుధవారం అరగంటసేపు గందరగోళం జరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన శ్రీ ఆర్.ఎన్. గోయంకా విదేశీమారకద్రవ్యనియంత్రణ చట్టంతోసహా అనేక నిబంధనలనుల్లంఘించారని శ్రీ దేవీలాల్ లేఖలో వ్రాసినట్లు సభ్యులు చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వసంత సాఠే సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఆ ఉత్తరప్రతులుగా పేర్కొంటూ కొన్నివాక్యాలను గాలిలో ఊపుతూ ఈ లేఖ ఏప్రిల్ 1 నే వ్రాసినట్లు ఆయన చెప్పారు. ఈ లేఖ శ్రీ దేవీలాల్ వ్రాసినదేనా అని ఆయన ప్రశ్నించారు. అలా అయిన పక్షంలో దానిపై ప్రధాని తీసుకొన్న చర్య ఏమిటో తెలపవలసిందిగా శ్రీ సాఠే కోరారు. ప్రధాని ఈ అంశంపై ఒక తక్షణ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ సభ దీనిని చర్చించాలనికూడా పట్టుబట్టారు.

సభను ఒక్కసారి ఆశ్చర్యంలో ముంచెత్తాలని శ్రీ సాఠే ప్రవర్తిస్తున్నారంటూ టి.డి.పి. నాయకుడు శ్రీ అద్వాని అభ్యంతరం లేవనెత్తాడు. ఇటువంటి అంశాలు లేవనెత్తడానికి ఒక పద్ధతి ఉందని ఆయన అన్నారు. ఆ లేఖ ప్రతిని చదవాడని సభాపతికి పంపి సభ్యుడు సరైన నోటీసు ఇవ్వవలసి ఉంటుందని శ్రీ అద్వాని అన్నారు. సభాపతి మాత్రమే అది ఎంతవరకు సరైనదో నిర్ణయిస్తారని చెప్పారు. అప్పుడు మాత్రమే ప్రధాని, ఉపప్రధానుల అభిప్రాయాలు కోరవలసి ఉంటుందని వివరించారు.

మంగళవారం జరిగే ఉత్తర ప్రత్యుత్తర ప్రతులను ఈ విధంగా సభలో ప్రవేశపెట్టడాన్ని తాను వ్యతిరేకిస్తానని శ్రీ అద్వాని అన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడానికి తాను వ్యతిరేకినికానని, కేవలం సరైన పద్ధతిలో మాత్రమే లేవనెత్తమంటున్నానని ఆయన స్పష్టం చేశారు. జనతాపార్టీ కాలంలో అప్పటి ప్రధాని శ్రీ మొరార్జీకి, మరోమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు బహిర్గతం చేయవలసిందిగా అప్పుడే తాను చేసిన సూచనను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు పద్ధతులు పాటించకుండా ఏ అంశాన్నైనా ఎలా లేవనెత్తుతారని శ్రీ సోమ్‌నాథ్ ఛటర్జీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సభాపతి ఈ అంశాన్ని లేవనెత్తడానికి అనుమతించాలా వద్దా అన్నది నిర్ణయించకుండా ఈ అంశాన్ని ఎలా ప్రస్తావిస్తారని న్యాయశాఖ మంత్రి శ్రీ దినేష్‌గోస్వామి ప్రశ్నించారు. అది స్పీకర్ ప్రతిష్ఠనుకూడా దిగజార్చేది కావచ్చని ఆయన అన్నారు. నిబంధనలు, పద్ధతులు అధిగమించనంతవరకు ప్రభుత్వం ఏ చర్చను నిలిపివేయదని ఆయన ప్రకటించారు.

నోటీసు ఇచ్చేటప్పుడు సంబంధిత లేఖ ప్రతిని జతచేయలేదని శ్రీ సాఠేకు స్పీకర్ శ్రీ రబీరే చెప్పారు. ఆ విధంగా చేయవలసిందిగా శ్రీ సాఠేకు సలహా ఇచ్చి అంశం ముగిసినట్లు స్పీకర్ ప్రకటించారు. శ్రీ జనార్దన్‌పూజారితోసహా పలువురు కాంగ్రెస్ సభ్యులు దీనితో తృప్తిపడక ఇంకా గందరగోళం చేయడంతో ఒక దశలో 'మీకేమవుతోంది పూజారిగారూ?' అని స్పీకర్ ప్రశ్నించారు.

మిట్ట మధ్యాహ్నం

జంటనగరాలలో ఉష్ణోగ్రత

సెం.గ్రే.	ఫా.హీ.
40.0	104.0

వారం-వర్జ్యం

గురువారం

ప్రమాదినామ సం. చైత్ర బహుళ మ. రా. 12-57; శ.మ. రా. 12.12; తె.వ. 4-11ల 5-47వ.



వెంకటేశ 70 ఎం.ఎం.ఏ.సి హైదరాబాద్, మేనక థియేటర్ లాల్‌దర్వాజా 10.45 2.00 6.00 9.00 మీరా ఏ.సి-మైసారాలాబాద్, శోభన ఏ.సి-బాలానగర్ 11.00 2.00 6.00 9.00, మనోహర్ ఏ.సి-సికింద్రాబాద్ 11.15 2.15 6.15 9.15, రామచంద్రా ఏ.సి-మల్కాజిగిరి, యూనిక్ 70 ఎం.ఎం.ఏ.సి-సంతోష్‌నగర్ 10.30 1.30 5.30 8.30, శ్రీదేవి ఏ.సి చిలకలగూడ 12.00 3.00 7.00 10.00, శ్రీరమణ 70 ఎం.ఎం.ఏ.సి-అంబర్‌పేట, శీష్‌మహల్-అమీర్‌పేట 11.45 2.45 6.45 9.45, వెంకటాద్రి 70 ఎం.ఎం.ఏ.సి దిల్‌సుఖ్‌నగర్ 11.30 2.30 6.30 9.30, సుష్మా 70 ఎం.ఎం.ఏ.సి-వనస్థలిపురం 12.15 3.15 7.15 10.15 నవరంగ్ ఏ.సి జాంబాగ్ 12.00 2.45 6.45 9.45, సుభాష్ ఏ.సి-ముషీరాబాద్ ఉదయం 10.30 గం. మహేశ్వరి 70 ఎం.ఎం.ఏ.సి-కాచిగూడ ఉదయం ఆటలు, అత ఏ.సి. హైదరాబాద్ ఉ.11.00 గం. శ్రీనివాస ఏ.సి రామచంద్రాపురం 12.00 3.00 7.00 10.00 రామయ్య చిత్రమందిర్ ఏ.సి-వరంగల్, వెంకట్రామ ఏ.సి-వరంగల్, అశోక్ ఏ.సి హన్మకొండ, శ్రీనివాస ఏ.సి-ఖమ్మం, సుందర్ ఏ.సి-ఖమ్మం, సంధ్య 70 ఎం.ఎం.ఏ.సి-నిజామాబాద్, నటరాజ్ నిజామాబాద్, తిరణ్‌దాస్-కరీంనగర్. అడ్వాన్సు బుకింగ్: వెంకటేశ 70 ఎం.ఎం.ఏ.సి నందు ఉదయం 11.00 గం. నుండి 1.00 గం. వరకు సాయంత్రం 4.00 గం. నుండి 5.00 గం. వరకు

నిర్మాత: శ్రీ ఆత్మపిలియు, సీడెడ్: నాగార్జునపిలింస్

పథం మారిన 'పీపుల్స్‌వార్' పోరాటపంథా

ఇది ప్రజాప్రభుత్వ ఎత్తుగడ!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 18:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నక్సలైట్లపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల సమయానుకూలంగా "ఎత్తుగడ" ను మార్చుకొంటున్న కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలోని పీపుల్స్‌వార్ గ్రూపు ప్రస్తుతం సరికొత్త పంథాను రూపొందించుకొంది. ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కల్పించిన స్వేచ్ఛాయుత వాతావరణాన్ని అనుకూలంగా మార్చుకొని గ్రామాల్లో తిరుగుతూ గ్రామస్థులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలతోపాటు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూమి వివాదాల సమస్యలను ప్రజాకోర్టులు విరివిగా నిర్వహించి పరిష్కరించాలన్న తమ వ్యూహాన్ని కార్యరూపంలో పెట్టే ప్రకియకు శ్రీకారం చుట్టారు.

భూసమస్యను పరిష్కరించడంతోపాటు సాయుధదళాలు పని చేస్తున్న గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు కల్పించేందుకు కూడా అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులపై, అధికారులపై వత్తిడితేవడం, స్థానికగూండాలు, రౌడీల నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం, సర్పంచులు సింగిల్‌విండో సైర్మన్లు ఎక్కడైన గ్రామస్థులను వేదిస్తుంటే వారి నుంచి ప్రజలను విముక్తుల్ని చేయడం లాంటి కార్యక్రమాలను పీపుల్స్‌వార్ గ్రూపు రూపొందించుకున్నట్లు ఇటీవల అజ్ఞాతం వీడివచ్చిన ఒక నాయకుడు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

నూతనపంథాలోనే భాగంగా ఇప్పటికే తెలంగాణా జిల్లాల్లో వివిధ గ్రామాల్లో ఉన్న భూస్వాముల ఆక్రమణలో ఉన్న భూములు వివరాలు సేకరించినట్లు ఆ నాయకుడు తెలిపాడు. కొన్నివోట్ల నిరువేదలకు చెందిన భూముల సైతం భూస్వాముల ఆక్రమణలో ఉండడమే గాక, భూపరిమితిచట్టంలో ఉన్న లొసుగులవల్ల తప్పించుకున్న భూములను సైతం పేదలకు పంచాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే మెదక్ జిల్లాలో ఇప్పటికే సుమారు నాలుగువందల ఎకరాల భూమిని పేదలకు పంచినట్లు ఆయన చెప్పారు. వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కూడా ఎంతోమంది భూస్వాములు ప్రభుత్వ భూములు, నిరుపేదల భూములు పీపుల్స్‌వార్ గ్రూపు శోక్యంతో తిరిగి ఇచ్చివేశారని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఇలాంటి సమస్య నల్లగొండజిల్లాలో ఎక్కువగా ఉందని, అక్కడ కూడా సాయుధరైతాంగదళాలు సమస్య పరిష్కారానికి పూనుకొంటున్నాయని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇదిలావుండగా భూములు అక్రమ ఆక్రమణకు సంబంధించి ఎంతోమంది నిరువేదలు కోర్టులలో వేసిన కేసులు దీర్ఘకాలికంగా పరిష్కారం కాకపోవడంతో ఒక్క ప్రజాకోర్టు తీర్పుతో సమసిపోతున్నందున గ్రామస్థులు ఎక్కువగా పీపుల్స్‌వార్ గ్రూపును ఆశ్రయిస్తున్నారు.

ప్రజాకోర్టుతోనే సరిపోదు

నూతన ఎత్తుగడ ప్రకారం ప్రజాకోర్టులను అధికం చేయాలని నిర్ణయించుకున్నప్పటికి కేవలం గ్రామాల్లో ఈ కార్యక్రమంతోనే సరిపెట్టుకోవడాన్ని కూడా నిర్ణయించుకున్నట్లు తెల్పింది.

గతంలో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు గ్రామాల్లో పంచాయితీలు నిర్వహించి, చివరకు ఆ పార్టీల నాయకులు పంచాయితీలకే పరిమితమైనారని, ఇది దృష్టిలో పెట్టుకొని పీపుల్స్‌వార్ గ్రూపు కూడా అలాకావద్దని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ఇప్పటివరకు పీపుల్స్‌వార్ గ్రూపు నిర్వహించిన ప్రజాకోర్టులలో ఎక్కువగా భార్యా భర్తల మధ్య ఏర్పడే వివాదాలు, వ్యక్తిగతంగా ఏర్పడే చిన్నచిన్న ఘర్షణలకు సంబంధించినవే కావడంవల్ల ప్రజాకోర్టులు పరిమిత వ్యక్తులకు లాభాన్ని చేకూర్చాయని, ఇకనుంచి సాధ్యమైనంత ఎక్కువమందికి లాభం చేకూరే ప్రజాకోర్టులనే ఎక్కువగా నిర్వహించాలని కూడా నిర్ణయించుకున్నారు.

ఇదిలావుండగా తెలుగుదేశం ప్రభుత్వం అదికారంలోవుండగా పీపుల్స్‌వార్ గ్రూపు వారికి సురక్షిత జిల్లాగా ఉన్న నల్లగొండ జిల్లాలో కూడా ఇటీవల తమ కార్యక్రమాలను ఉధృతం చేశారు.

గతంలో వరంగల్, కరీంనగర్, మెదక్‌జిల్లాలలో పోలీసులకు చిక్కకుండా ఉండడంకోసం నల్లగొండజిల్లాలోని తుంగతుర్తి, ఆలేరు, యాదగిరిగుట్ట, సంస్థాన్ నారాయణపూర్, మునుగోడు రాజాపేట మండలాలను ఎంపికచేసుకొని గ్రామాల్లో ఉండేవారు. అయితే డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కల్పించిన స్వేచ్ఛాయుత వాతావరణం తర్వాత జిల్లాలోని ఆయా మండలాలలో సైతం యవకులకు ఆయుధాల ఉపయోగించే పద్ధతులపై శిక్షణ ఇచ్చి సాయుధ దళాలు ఏర్పాటు చేశారు. ఇటీవల సంస్థాన్ నారాయణపూర్ మండలంలో ప్రముఖ కళాకారుడు గద్దర్ కార్యక్రమంను ఏర్పాటు చేసి లక్షలసంఖ్యలో జనాన్ని సమీకరించ గలిగారు.

వేకనూరుహత్యల పైసిబిసిఐడిదర్యాప్తు

(1వ పేజీ తరువాయి)

గుణదలలోని ఒక ఇంటిలో బాంబుపేలింది. ఆనాడే మేము చెప్పాం-విజయవాడలో బాంబులు తయారవుతున్నాయని. పోలీసులు కూడా దాన్ని ధృవపరిచారు. అయితే కొద్దిరోజులకే ఆకీయ వత్తిడులకు లొంగిపోయిన పోలీసులు అవి దీపావళి పటాసులని పేర్కొన్నారు. ఆ తర్వాత పొగబాంబులు వేసి నిరాహారదీక్ష చేస్తున్న రంగాగారిని హత్య చేశారు. ఆ తర్వాత వరుసగా మరికొందరు కాంగ్రెస్ కార్యకర్తలను తెలుగుదేశం గూండాలు హత్య చేశారు" అని ఆమె తీవ్ర స్వరంతో చెప్పారు.

"విజయవాడలో కొందరు తెలుగుదేశం గూండాలు బాంబుల తయారీ రాకెట్‌ను పోషిస్తున్నారు. కిరాయి హంతకులుగా మారి హత్యలు చేస్తున్నారు. ఈ రాకెట్‌ను ఛేదించాలి ప్రభుత్వం. లేకపోతే విజయవాడ మరో పంజాబ్‌గా మారుతుంది. తెలుగుదేశం గూండాలకు రంగా గారితోపాటు 13 మంది కార్యకర్తలను బలిపెట్టుకున్నాం" అని ఆమె చెప్పారు. కృష్ణా జిల్లా, విజయవాడ పోలీసు యంత్రాంగాన్నంతా క్షాళన చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వేకనూరులో జరిగిన హత్యాకాండ రంగా హత్య జరిగిన తీరులోనే కొనసాగిందని ఆమె పేర్కొంటూ లెయిల్‌ను పాడిగించమని కోరినా పోలీసులు ఖాతరుచేయలేదని తెలిపారు. ఆ మధ్య నర్సరావుపేట నుంచి రు. 75 వేల విలువచేసే బాంబులు రవాణా అయ్యాయని చెప్పిన పోలీసులు వివరాలను పేర్కొనలేదని ఆమె తెలిపారు. "స్థానిక (విజయవాడ) తెలుగుదేశం నాయకులు ఫైట్ అండ్ ఫినిష్ అంటూ రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారు. ఒక వేళ వాళ్ళ సవాలును మేము స్వీకరించి విజయవాడలోని పి.డబ్ల్యు.డి. గ్రౌండ్సులో ఫైట్ చేస్తే విజయవాడ శాంతిభద్రతలు ప్రభుత్వమే కాపాడుకోవల్సివస్తుంది. కనుక అలాటి ప్రకటనలు చేస్తున్న తెలుగుదేశం గూండాల చర్యలను అరికట్టండి" అని ఆమె చెప్పారు.

అనంతరం శ్రీ వంగవీటి చలపతిరావు మాట్లాడుతూ విజయవాడ, కృష్ణాజిల్లాల పోలీసులు కొన్ని స్వార్థపర శక్తులకులోంగి తాగుడుకీ, అవినీతికి బానిసలయ్యారనీ, కనుక పోలీసు యంత్రాంగాన్నంతా క్షాళన చేయాలని కోరారు.

విజయవాడలో ఏడేళ్ళుగా బాంబుల తయారీ కొనసాగుతున్నదనీ, దాన్ని బట్టబయలు చేయాలనీ, వేకనూరులో హత్యకు గురైన వారి కుటుంబసభ్యులకు లక్ష రూపాయలకు తగ్గకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ తరుణంలో తాము కూడా మాట్లాడతామని తెలుగుదేశం పార్టి సభ్యులు ప్రయత్నించినప్పుడు నోటీసులో పేర్లు లేవు కనుక అనుమతించనని ఉప సభాపతి చెప్పారు.

అయితే తాము నోటీసుని ఇవాళ ఉదయం 8 గంటలకే అందజేశామని శ్రీ విద్యాధరరావు, శ్రీ చంద్రబానాయుడు తెలిపినప్పటికీ సభాపతి ఆ నోటీసును అనుమతించలేదని ఉప సభాపతి చెప్పారు. ఈ తరుణంలో తె.దే సభ్యులు ఉపసభాపతితో వాగ్వివాదానికి దిగారు. ఒక సందర్భంలో తె.దే సభ్యులకు, కాంగ్రెస్ సభ్యులకు కూడా వాగ్వివాదం జరిగింది. అనంతరం తె.దే విప్ శ్రీ దండు శివరామరాజుకు, శ్రీ సింహాద్రి సత్యనారాయణకు మాట్లాడటానికి ఉపసభాపతి అనుమతించారు. శ్రీ శివరామరాజు మాట్లాడుతూ "1982 తర్వాత జరిగిన హత్యాలన్నీ తెలుగుదేశం వారి మీదతోస్తున్నారే, మరి 82కు ముందు జరిగిన హత్యలన్నీ ఎవరు చేసినట్లు? అంతకు ముందు హత్యలు జరుగలేదా? అని ప్రశ్నించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. ఇరువర్గాల నడుమ తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరగబోతుండగా ఉపసభాపతి లేచి సభ్యులను సమాధానపరిచారు.

ఆ తర్వాత చీఫ్ విప్ శ్రీమతి నన్నపనేని రాజకుమారి మాట్లాడే ప్రయత్నం చేసినప్పుడు ఉపసభాపతి జోక్యం కల్పించుకొని "నువ్వుండవమ్మా మధ్యలో ఏమిటీ" అని ఆపివేశారు. అయినప్పటికీ శ్రీమతి రాజకుమారి, శ్రీమతి రత్నకుమారి శ్రీ శివరామరాజు నడుమ వాగ్యుద్ధం జరిగింది. శ్రీ శివరామరాజుకు అడ్డుతగులుతూ "రాజుగారూ మీ వాయిలెన్స్ ఆపండికాస్తా" అని ఉపసభాపతి మందలించారు.

అనంతరం సభ్యులువేసిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి శ్రీ సమరసింహారెడ్డి సమాధానమిస్తూ సంఘవిద్రోహకశక్తుల ఆటకట్టించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధిని కలిగివుందనీ, నిందితులు ఏ పార్టీ వారైనా శిక్షించేందుకు వెనుదీయదనీ చెప్పారు.

విజయవాడ పరిసర ప్రాంతాల్లో జరిగిన హత్యల్లో పోలీసులపాత్ర పరోక్షంగానో, ప్రత్యక్షంగానోవుందన్న విషయాన్ని శ్రీ సమరసింహారెడ్డి అంగీకరిస్తూనే వేకనూరు హత్యాకాండలో గుడివాడకు చెందిన పోలీసు కానిస్టేబుల్ తుంగల సుబ్బారావు ప్రత్యక్షంగానే పాల్గొన్నాడని తెలిపారు.

పుల్లంపేట కక్షల గూర్చి.....

ఎన్నికల సమయంలో కడప జిల్లా పుల్లంపేటలో జరిగిన దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడిన వారందరినీ పోలీసులు అరెస్టుచేశారనీ, కేసుల దర్యాప్తు జరుగుతున్నదని రెవెన్యూ మంత్రి శ్రీ సమరసింహారెడ్డి శాసనసభలో తెలిపారు. శ్రీయుతులు పి. శివారెడ్డి, వెంచయ్య, గోపాలకృష్ణారెడ్డి 304వ నిబంధన క్రింద ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడు శ్రీ సమరసింహారెడ్డి పై విషయాన్ని తెలిపారు. ఎన్నికల సమయంలో జరిగిన పది ఘర్షణల్లో రెండు ప్రధాన రాజకీయ పార్టీలకు చెరినగం పాత్ర వున్నదని ఆయన తెలిపారు.

కోడూరులో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని రాజంపేటలో ఎస్.డి.పి.ఒ నెలకొల్పే విషయాన్ని యోచిస్తామని మంత్రి చెప్పారు. మారణాయుధాల నింకా స్వాధీనం చేసుకోలేదనీ, త్వరలోనే స్వాధీనపర్చుకుంటామని ఆయన తెలిపారు.

తీరప్రాంతబెస్తలకు సౌకర్యాలు కావాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 18:

సముద్రతీర ప్రాంతాలలో పనిచేసే మత్స్యకార్మిక కుటుంబాలకు సరైన సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ పెంచలయ్య ప్రభుత్వాన్ని కోరారు.

శాసనసభలో బుధవారం రాత్రి అటవీ, మత్స్య, పశుసంవర్ధకశాఖ, మార్కెటింగ్ పద్దతులపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పైవిధంగా అన్నారు. మత్స్య పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకు వీలుగా మత్స్యశాఖకు విరివిగా నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మత్స్య కార్మికులకు తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, ఉండడానికి ఇల్లు లాంటి ప్రాథమిక సౌకర్యాలులేవని శ్రీ విషయాలలో ప్రభుత్వం చొరవ తీసుకొని సరైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. సముద్రతీరాన నివసించే మత్స్యకార్మికులకు మంచినీటి సౌకర్యంలేక బురదనీరు తాగుతున్నారని ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే చొరవ తీసుకొని మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మత్స్య కార్మికులకు గ్రూప్‌ఇన్సూరెన్స్ పథకం కల్పించడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో చేపల పెంపక కేంద్రాలను అధికం చెయ్యాలని కోరారు. కృష్ణపట్టణంరేవును ఫిషింగ్ కార్పొరేషన్‌గా అభివృద్ధిపరచని మత్స్య కార్మికులకు సరైన ఉపాధికల్పించాలని ఆయన కోరారు.

కృష్ణామిగులుజలాల పంపిణీకల్ల

(1వ పేజీ తరువాయి)

అనుగుణంగా తెలుగుగంగను నిర్మిస్తున్నందువల్ల దానికి అనుమతి ఇవ్వవలసిన బాధ్యత కేంద్రంపై ఉందని ఆనాడు తాము స్పష్టంచేశామని ఇప్పుడా వైఖరిలో మార్పులేదని ఆయన అన్నారు. ఈ అభిప్రాయాన్ని అనుసరించే తెలుగుగంగ ప్రాజెక్టుకు వెంటనే అనుమతి ఇవ్వాలని జాతీయ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కోరుతారా అని అడిగితే ముఖ్యమంత్రి కోరితే తప్పకుండా విజ్ఞప్తి చేస్తాను చెప్పందే వారివని నేనెట్లా చేస్తాను అని ఆయన అన్నారు.

కృష్ణానది మిగులుజలాలపై పూర్తి అధికారం మనరాష్ట్రానిదేనని దానిగురించి ఎవరు ప్రశ్నించరాదని ఆయన చెప్పారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తే అందుకే వెళ్లలేదని ఆయన అన్నారు. 21వ తేది సమావేశం మమ్మల్ని అడిగి నిర్ణయించలేదు. ఏమయినా తగిన గౌరవ ప్రదమైన నిర్ణయం చేయాలని రాష్ట్రప్రగతికి ఆటంకం కలిగించే విధంగా తీసుకోకూడదని చెప్పామని ఆయన వివరించారు. బి.జె.పి. నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ మిగులు జలాలుకాని తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో గాడి పాత ప్రభుత్వం అనుసరించిన వంధాలోనే పోవాలని కోరామని తెలిపారు.

తెలుగుగంగతోసహా కృష్ణానదిపై తీసుకుంటున్న కొత్త ప్రాజెక్టులన్నింటిని నీటిని ఆదాచేసుకోవడం ద్వారా నిర్మిస్తామని స్పష్టం చేయాలని మిగులజలాల ప్రసక్తే ఎత్తరాదని శ్రీ మైసూరారెడ్డి చెప్పారు.

శ్రీనగర్‌లో కర్ఫ్యూసడలింపు పరిస్థితి ప్రశాంతం

జమ్ము, ఏప్రిల్ 18:

శ్రీనగర్ పట్టణంలో నేటి ఉదయం ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూని సడలించారు. కర్ఫ్యూ సడలించిన సమయంలో పరిస్థితి ప్రశాంతంగా వుంది. ఈ ప్రాంతాలలో ఏప్రిల్ 7 వ తేదీ విధించిన నిరవధిక కర్ఫ్యూని నేటి ఉదయం మాత్రమే సడలించారు. కర్ఫ్యూ సడలించిన సమయంలో పెద్ద ఎత్తున ప్రజలు వినియోగవస్తువుల కొనుగోలుకు ఇండ్ల నుంచి బయటకు వచ్చారు.

కాశ్మీర్ లోయలోని పెద్దపట్టణాల్లో కూడా నేడు కర్ఫ్యూ సడలించిన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అధికారవర్గాలు పేర్కొన్నాయి. కర్ఫ్యూ తొలగించిన సమయంలో ఏ విధమైన వాహనాల్ని అధికారులు అనుమతించలేదు.

సైనిక శిక్షణప్రాంతం పుల్వులుదాటి ప్రవేశించిన పదిమంది యువకుల్ని గత రాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీనగర్ పట్టణంలో సైనికదళాలు ప్రతిఇల్లూ సోదాచేస్తున్నాయి.

అసెంబ్లీలో అరనిముషం చీకటి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 18:

బుధవారం శాసనసభలో అరనిముషంపాటు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఉదయం గం.10-19 ల సమయంలో అరనిముషం పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీనితో శాసనసభలో చీకటి అలముకుంది. సభా కార్యక్రమాలు ఒక్కమాటున స్థంభించాయి. సభలో నిశ్శబ్దవాతావరణం నెలకొంది.

ప్రతిపక్ష సభ్యుల స్థానాలనుంచి రోశయ్యగారు, రోశయ్యగారూ (విద్యుత్‌మంత్రి) అంటూ శబ్దాలు వినిపించాయి. ఈ అంధకారంలో ఎవరు ఈ శబ్దాలు చేసారో సభ్యులకు కనిపించలేదు. అరనిముషం తరువాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావటంతో సభాకార్యక్రమాలు కొనసాగాయి.

సహకరిస్తే సర్‌సిల్క్ తెరుస్తాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 18:

ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ ఫ్యాక్టరీ కార్మికులు సహకార సంఘంగా నమోదుచేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కోటిరూపాయలు ఇచ్చి ఈ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి చర్యలు తీసుకుంటామని అర్థిక విద్యుత్‌శాఖల మంత్రి శ్రీ కె. రోశయ్య బుధవారం శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు పి. పురుషోత్తమరావు, జి. ముద్దుకృష్ణమనాయుడు, ఎ. మాధవరెడ్డి, కె. రమాకాంత్ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంగా ఈ విషయాన్ని తెలిపారు.

ఈ ఫ్యాక్టరీని తెరిపించడానికి అఖిల భారత పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు లోన్లు అఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ సంస్థకు లేఖలుకూడా రాయడం జరిగిందని, 12-1-90న ఈ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించే విషయంపై అధికారుల స్థాయిలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.

ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం 1985లో లాకౌట్ ప్రకటించిందని, అందువల్ల ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 3 వేల 500 మంది కార్మికులు నానా అగచాట్లు పడుతున్నారని గతంలో కొంతమేరకు కార్మికులకు ఆర్థికసహాయంచేయడం జరిగిందని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

ఈ ఫ్యాక్టరీని ఖాయిలాపడ్డ పరిశ్రమగా పరిగణించి 6-10-87న బోర్డు ఆఫ్ ఇండస్ట్రియల్ రీహైనాన్స్ సంస్థకు పరిశీలనకు పంపామని, ఈ సంస్థ అఖిలభారత పారిశ్రామిక అభివృద్ధి సంస్థను ఆపరేటింగ్ ఏజన్సీగా నియమించిందని, ఈ సంస్థలు ఈ ఫ్యాక్టరీని తెరిపించడానికి కొన్ని ప్రత్యామ్నాయ సూచనలు చేసాయని ఆయన తెలిపారు.

ఈ ఫ్యాక్టరీలో 4 కోట్ల 78 లక్షల రూపాయల మేరకు అదనపు పెట్టుబడులతో నడిపించవచ్చునని లేక నూలు డివిజన్‌లో 3 కోట్ల 42 లక్షల రూపాయల మేరకు పెట్టుబడి పెట్టినడిపించవచ్చునని, ఒక కోటి 61 లక్షల రూపాయలు ఈక్విటిగా వడ్డిలేని రుణంగా ఇవ్వాలని, ఎక్సైజ్ డ్యూటీలో 39 లక్షల రూపాయలలో సగం తీసివేయాలని, విద్యుత్‌కోత లేకుండా మినహాయింపు ఇవ్వాలని ఈ సంస్థలు అనేక సూచనలు చేసాయని మంత్రి వివరించారు.

ఈ విషయాలను రాష్ట్రప్రభుత్వం క్షుణ్ణంగా చర్చించిందని ఆయన తెలిపారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి(కాం) ఈ ఫ్యాక్టరీ లాకౌట్‌కు దారితీసిన కారణాలు ఏమిటని ప్రశ్నిస్తూ గత ఆరు సంవత్సరాలనుంచి కార్మికులకు తినడానికి తిండి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు

సాధ్యమైనంత త్వరలో ఈ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి తెలిపారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎన్టిరామారావు మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీని తెరిపించడానికి గతంలో ఒక సంఘాన్నికూడ నియమించడం జరిగిందని, కాలదోషంపట్టిన యంత్రాలను పునరుద్ధరించాలని గతంలో చెప్పారని, ఈ ఫ్యాక్టరీ కార్మికులు సహకారసంఘంగా ఏర్పడితే కోటి రూపాయలు ఇస్తామని తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభలో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఈ ఫ్యాక్టరీ ఆధునికరణకు ఏమి చర్యలు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు.

ఈ ఫ్యాక్టరీని దక్షిణభారత టెక్స్‌టైల్స్ సంఘం అధ్యయనం చేసిన సమాచారం తనవద్ద ఉన్నదని గతప్రభుత్వం కమిషన్‌ను నియమించిన సమాచారం ఏమీలేదని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

గతప్రభుత్వం కమిషన్ వేయలేదని మంత్రి చెప్పడం సభను తప్పుదారి పట్టించడమేనని ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎన్టీ రామారావు అన్నారు.

మానవతాదృష్టితో ఈ ఫ్యాక్టరీని తెరిపించాలని కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ సంతోష్‌రెడ్డి కోరారు.

ఉపాధి కోల్పోయిన కార్మికులను ఆదుకోవాలని తెలుగుదేశం సభ్యులు శ్రీ కె. రమాకాంత్ కోరారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు (తెదే) ఈ ఫ్యాక్టరీలో ఉపాధి కోల్పోయిన కార్మికులకు సింగరేణి కాలరీస్‌లో ఉపాధి కల్పించాలని గతప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అన్నారు.

సింగరేణి ఫ్యాక్టరీలో సర్‌సిల్క్ కార్మికులకు ఉపాధి కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

శ్రీ పి. పురుషోత్తమరావు (ఇం) ఈ ఫ్యాక్టరీ కార్మికులకు భృతిగా ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు.

శ్రీ బి. గణేశన్

ఎస్‌బిహెచ్ సి.జి.ఎం గా గణేశన్

హైదరాబాద్, ఏప్రిల్ 18:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ప్రణాళిక, అభివృద్ధి) జనరల్ మేనేజర్ శ్రీ బి. గణేశన్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా ప్రమోట్ అయ్యారు. 1951లో ఆయన బ్యాంక్‌లో చేరారు. 1984లో ఆయన జనరల్ మేనేజరయ్యారు. రుణాలవిభాగం చీఫ్ మేనేజర్, గన్‌ఫౌండ్రీ, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మొదలయిన పదవులు ఆయన నిర్వహించారు.

శ్రీ ఎం. రాజశేఖరశర్మ

ఎస్.బి.హెచ్ (రుణాలు) చీఫ్ మేనేజర్ శ్రీ ఎం. రాజశేఖర్‌శాస్త్రి జనరల్ మేనేజర్ స్థాయికి ప్రమోటయ్యారు. 1964లో ఆయన బ్యాంక్‌లో చేరి, 1983లో అసిస్టెంట్ జనరల్ మేనేజరయ్యారు. హైదరాబాద్ జోన్ జోనల్ మేనేజర్, ఫైనాన్స్, అకౌంట్స్ చీఫ్ మేనేజర్ మొదలయిన పదవులు ఆయన గతంలో నిర్వహించారు.

కట్నంకోసం ఒకతె; కాపురానికి మరొకతెనా!!!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 18:

తనను వరకట్నం కోసం వేధించి ఇంట్లోంచి తరిమేయడమే కాకుండా, చట్టవిరుద్ధంగా మరో అమ్మాయిని పెళ్ళాడి సంసారం సాగిస్తున్న తన భర్తను శిక్షించండి అంటూ ఒక ఇల్లాలు పోలీసులకు మొర పెట్టుకుంది.

వనస్థలిపురంలో నివశిస్తున్న శ్రీమతి పి.సాలమ్మ తన భర్త పి.లక్ష్మయ్యను శిక్షించాలని పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఈ కేసును వనస్థలిపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌స్థంబంమీదనుంచి కిందపడి ఉద్యోగిమృతి

జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్తు లైనును బాగుచేయడానికి కరెంటుస్థంభం ఎక్కిన విద్యుత్తుబోర్డు ఉద్యోగి శ్రీ సయ్యద్ మహబూబ్‌అలి ప్రమాద వశాత్తు కిందపడి మృతి చెందాడు.

ఈ కేసును జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నగల చోరి

సంజీవరెడ్డినగర్ ప్రాంతంలో నివశిస్తున్న శ్రీ వి.కోటేశ్వరరావు ఇంట్లో దొంగలుపడి 36 గ్రాముల మంగళసూత్రాలను దొంగిలించారు. ఈ కేసును సంజీవరెడ్డినగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అదే విధంగా మహాంకాళిగుడి ప్రాంతంలో నివశిస్తున్న శ్రీ అలంబర్వాల్ ఇంట్లో నుంచి వారి పనిమనిషి సుందర్ జోషి దాదాపు రు. 8 వేల విలువైన నగలు, కొంత నగదు, దొంగిలించి పారిపోయాడు. ఈ కేసును మహాంకాళి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిత్యావసరసరుకులచట్టం పరిధిలో ఎరువులుకూడా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 18:

రాష్ట్రంలో కత్తి ఎరువులను, క్రిమిసంహారక మందులను అరికట్టడానికి ప్రస్తుతం చట్టంలోవున్న లోపాలను కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చామని ఈ విషయంలో కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావడానికి రాష్ట్రప్రభుత్వ సూచనలను కోరిందని వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎన్.జనార్దన్‌రెడ్డి బుధవారం శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు ఎస్. సత్యనారాయణరావు, డి.శివరామరాజు ప్రభృతులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ క్రిమిసంహారక మందులు, ఎరువులు కత్తిని అరికట్టడానికి వీటిని నిత్యావసర సరకుల చట్టం క్రింద తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

శ్రీ ఎం.రఘూమారెడ్డి (తె.దే) రాష్ట్రంలో కత్తి క్రిమిసంహారకమందులు భారీగా ఉత్పత్తి జరుగుతున్నాయని, కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఈ మందులను ఉత్పత్తిచేసే కంపెనీలే కత్తి మందులను ఉత్పత్తి చేస్తున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా అని ప్రశ్నించారు.

సన్నకారు రైతులకు నాసిరకం క్రిమిసంహారక మందులను సరఫరా చేస్తున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ వి.రాంభూపాల్‌చౌదరి (కాం) గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కత్తి క్రిమిసంహారక మందుల కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నందున ప్రస్తుతం వున్న చట్టాలు ఈ కత్తి కంపెనీలను అరికట్టలేక పోతున్నాయని అన్నారు.

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో 20 క్రిమిసంహారక మందుల కంపెనీలను మూసివేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

శ్రీ డి.శివరామరాజు(తె.దే) ఏ ఏ ఎరువులు క్రిమిసంహార మందులు నాసిరకంగా నిర్ణయించారని, కత్తి మందులు చేసే కంపెనీలపై ఎన్ని కేసులు పెట్టారని ప్రశ్నించారు.

1989 ఫిబ్రవరి వరకు 8 వేల సాంపిల్స్‌ను తీసుకోవాలని తీర్మయిం చామని అయితే 5 వేల 917 సాంపిల్స

మరో సతీసహగమనం

(జలదంకి ప్రభాకరరావు)

నెల్లూరు, ఏప్రిల్ 18: భర్తలేనిదే తన బ్రతుకు వ్యర్థంగా భావించి చికల మనమ్మకాలకై కిరోసిన్ శరీరంపై పోసుకొని "అగ్నిస్నానం" చేసి అహాతై మరో సతీ సహగమనానికి పాల్పడ్డ లలిత అనే మహిళగాథ ఇది. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో లలిత మరణ వాఙ్మూలానికి వచ్చిన న్యాయమూర్తితో "నా భర్త మరణించాడు. ఇక ఈ భూమిపై తనకు దిక్కెవరూ లేరు. అందుకే ఇలా మరణానికి పాల్పడ్డాను" అన్న మరణ వాఙ్మూలాన్ని ఇచ్చింది. కావలి పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు మహారు 100 గజాల దూరంలో గత శనివారం సాయంత్రం పట్టపగలు అతికిరాతకంగా, పాశవికంగా హత్య గావింపబడ్డ మాధవరావు(25) అనే పాతుడి భార్య ఈ లలిత. వెళ్ళకు ముందు "సాహసవతి"గా పేరుగాంచిన వెళ్ళయి భర్త హత్య అనంతరం ఆ సాహసవతి సహనం కోల్పోయింది. సాహసవతిగా భూమిమీద నిలబడి బ్రతుకుబండి సాగించలేనేమోనని భావించింది. తన కడుపులో పెరుగుతున్న పసికందుతో సహా జీవితంపై వెగతెంపులు చేసుకొని అగ్నికి అహాతైంది.

లలిత మంచి కుటుంబంలోనే పుట్టింది. ఆమె స్వగ్రామం ప్రకాశం జిల్లాలోని "చాకిపర్లి". తండ్రి ఆ గ్రామ ఉపసర్పంచ్. యాదవకులానికి చెందిన ఈ లలిత ఆ గ్రామంలోని కుమ్మరి కులానికి చెందిన మాధవరావును ప్రేమించింది. మాధవరావు, లలితల ప్రేమ వివాహం వరకు దారితీసింది. అరువెలలక్షితం ఆ రెండు ప్రేమపక్షులు ఎగిరిపోయి జతకుదిరాయి. ప్రేమ పెళ్ళి సహించలేని లలిత తండ్రి ప్రేమజంటకోసం నాలుగుదిక్కుల గాలింపునకు తన అనుయాయుల్ని, బంధువుల్ని పంపారు. ఎట్టకేలకు ప్రకాశం జిల్లాలోని గుడ్లూరు మండలంలో లలితమ, మాధవరావును కనుగొన్నారు. ఆవేశంలోవున్న వారంతా వాళ్ళమార్గదానికి ప్రయత్నించారు. పరిష్కారానికి గుడ్లూరు పోలీస్‌స్టేషన్ వేదిక అయింది. పోలీసులు ఆ ప్రేమ జంటకు రక్షణ కల్పించి అభిప్రాయాలు పరికారు. అనంతరం ఈ జంట నెల్లూరుజిల్లాలోని కావలికి వచ్చి కొత్తకావురం ప్రారంభించింది. లలితభర్త మాధవరావు ఎలక్ట్రిషియన్ వృత్తిసాగిస్తూ భార్యకు ఎలాంటిలోటు లేకుండా జీవనం కొనసాగించుకొంటూ బ్రతుకుబండి సజావుగానే నడుపుకొస్తున్నాడు. కావలిలో కొందరు మిత్రులతో పరిచయం పెంచుకొన్నాడు. మిత్రులకు మరికొందరికి మధ్య తలెత్తిన వివాదాల్లో మాధవరావు అనూహ్యంగా తలదూర్చవలసి వచ్చింది. మిత్రుల వివాదాల్లో మాధవరావు పట్టపగలు జనసంచారం మధ్య అతిదారుణంగా హత్య గావింపబడ్డారు. భర్త అనురాగం, తల్లిదండ్రుల ఆదరణ లేని తను ఈ భూమికి భారంగా భావించిన లలిత ఆత్మాహుతి శరణ్యంగా భావించి అగ్నికి అహాతై పోయింది.

లలితభర్త మాధవరావు గత శనివారం హత్యకు గురి కావడానికి ప్రధాన కారణం పాతకక్షలుగా తెలుస్తోంది. కావలి డివిజనల్ పోలీసు అధికారి శ్రీ శ్రీహరిరావు కథనం ప్రకారం నిందితులు పఠాన్ అయూబ్‌ఖాన్, దేవరకొండ కన్నాక్షన్, ఆనంద్, వినయ్ అనే నలుగురు వ్యక్తులుగా తెలుస్తోంది. కావలి పట్టణంలోని శ్రీరాం థియేటర్ వీధిలోగల శ్రీదేవి హోటల్ వద్ద పాతుడు మాధవరావు టీ త్రాగుతూ శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో నిలుచొని వున్నాడు. నిందితులకు మాధవరావుకు మధ్య ముందు వాగ్వివాదం జరిగింది. మాధవరావు తమ హత్యగావింప బడతానని వూహించలేదు. ఒక్కసారి నిందితులు ముగ్గురు మాధవరావు చేతులు పట్టుకోగా, మరోవ్యక్తి కత్తితో పొడిచారు. తీవ్రంగా రక్తస్రావం అవుతున్నా ప్రాణాల్ని కాపాడుకోడానికి మాధవరావు ప్రయత్నించి సంఘటనాస్థలాన్ని విడచి ఒక 5గజాలదూరం పరుగెత్తి సమీపంలో వున్న పనువు లేటి సింహాద్రి ఇంటి వద్ద కుప్పకూలిపోయి అంతిమశ్వాస వదిలాడు. నిందితులు మాధవరావును వెంబడించి కుప్పకూలిపోవడాన్ని గమనించి పరారైనట్లు కొందరు చెబుతున్నా, ప్రత్యక్షసాక్షులమంటూ ముందుకు ఎవరూ రాలేక పోతున్నారు.

ఇలా తన భర్త హత్యోదంతం తెలుసుకొన్న లలిత మూడురోజులనుండి ఆత్మహత్య చేసుకోడానికి పాల్పడుతున్నట్లు, అయితే ఆమెకు ధైర్యం చెబుతూ మేము అండగా నిలబడతామని హామీలు ఇస్తూ స్థానిక "రంగా యువసేన" కార్యకర్తలు ఓదారుస్తూ వచ్చారు. ఎవరి పూరడింపులు తనకు ఫలితం ఇవ్వవని, పోయిన భర్త తిరిగిరాడని భావించిన లలిత సోమవారం సతీసహగమనానికి పాల్పడింది. మరో "రూపాకన్వర్"ను గుర్తుకు తెచ్చింది.

పాక్ మంత్రికి రాళ్లదెబ్బలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: : అక్రమిత కాశ్మీర్‌లోని గిల్వాన్లో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ వచ్చిన పాకిస్తాన్ [illegible] శ్రీ [illegible] పోయి మళ్లీ గంట తరువాత వచ్చి సభలో ప్రసంగించారని రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

[illegible] వ్యతిరేక నినాదాలు [illegible], అయితే తమ ప్రిన్సిపాలు ఏమిటో చెప్పలేదని పాకిస్తాన్ రేడియో పేర్కొంది.

జనవసమూహం చర్య కాశ్మీర్‌లో స్వాతంత్ర్య ఉద్యమానికి పోనిచేస్తుందని, ఈ ఉద్యమానికి పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ కట్టుబడి వుందని శ్రీ వాసిఫ్‌ఖాన్ అన్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

అగ్గిరాముడు	వెంకటేశ, మనోహర్, మీరా, శ్రీదేవి, రామచంద్ర, శ్రీరమణ, నవరంగ్, వెంకటాద్రి, నుష్మ, శోభన, మేనక, శిష్‌మహల్, యాదగిరి, శ్రీనివాస (రామచంద్రాపురం)
అగ్నిప్రవేశం	శాంతి, రాజేశ్వర్, మీరాడీలక్స్, రాఘవేంద్ర, కోణార్క, సత్యం, సురేష్
రక్తజ్వాల	సంధ్య35,అమరావతి
యమధర్మరాజు	ఓడియన్,అంజలి రాజధాని,సంపూర్ణ
కోకిల	సుదర్శన్70, గీత(రామచంద్రాపురం)
పోలీస్‌అధికారి	తారకరామ
కలియుగఅభిమన్యుడు	దీపక్, కృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
లాయర్‌విశ్వనాథ్	శ్రీనివాస
ప్రేమయుద్ధం	సుదర్శన్35
కొండవీటిదొంగ	దేవి70,ప్రతాప్
ఇదేం పెళ్ళాంబాబోయ్	స్వామి (సనత్‌నగర్)
కిరాతకుడు	ప్రశాంత్,విజయలక్ష్మి
శివ	షాధియేటర్
పోలీస్‌భార్య	సుభాష్,రామ్
మాయింటికద	అప్సర,రాధిక
రాముడుభీముడు	సంధ్య70
చెలిలోపువ్వు	శ్రీనివాస(ఉప్పల్)

హిందీ

బద్‌నామ్	జమ్నుద్,రాజాడీలక్స్, శ్యామ్,మిలన్,షమా,తిరుమల
ఆజాద్‌దేశ్‌కేగులామ్	పరమేశ్వరి, మంజు, ఆరాధన
దుష్మన్	సప్న
దేశ్‌ప్రేమీ	వెంకటరమణ
అమీరీగరీబీ	రామకృష్ణ35
క్రోధ్	మహేశ్వరి
దీవార్	ప్యాలస్
కిషన్‌కన్హయ్యా	సంతోష్
నసీబ్	నటరాజ్
మైనేప్యార్‌కియా	రామకృష్ణ70, అజంతా, విమల్, అంబా
మిష్టర్‌ఇండియా	గోకుల్
పాప్‌కాఅంత్	పద్మావతి
జీతహైషాన్‌సే	అత

ఇంగ్లీషు

పిల్స్	కుమార్70, లాంబా
క్రైమ్‌టైమ్	సప్తగిరి,శివ
హెర్‌లిటిల్	స్కైలైన్
సిరాకో	షాలిమార్
హాట్‌టార్గెట్	స్టైలింగ్
మూన్‌రేకర్	ఆనంద్
స్కార్‌ఫేస్	సూర్య70
క్రోకడైల్‌డుండీ2	సంగీత్70
ఎటేల్‌ఆఫ్‌లవ్	కమల్
క్రేజీబాయ్స్‌ఆఫ్‌దిగేమ్స్	సూర్య35

మలయాళం

ఎన్నైతేడి	లైట్‌హౌస్

ఉదయంఆటలు

తెలుగు

అగ్గిరాముడు	మహేశ్వరి,సుభాష్
కోకిల	రామకృష్ణ35,దీపక్,ప్రశాంత్
శ్రావణశుక్రవారం	సంధ్య35, అమరావతి,నటరాజ్
అగ్నిప్రవేశం	ఓడియన్
పోలీస్‌భార్య	తారకరామ
ప్రేమయుద్ధం	పరమేశ్వరి,మంజు
దసరాబుల్లోడు	రాజధాని
భోళాశంకరుడు	సప్తగిరి
జేబుదొంగ	గోకుల్
శివ	వెంకటరమణ
పోలీస్‌అధికారి	సుదర్శన్35
దేశోద్ధారకుడు	సంధ్య70
మోడల్‌గరల్	విమల్
కలియుగఅభిమన్యుడు	సుదర్శన్70, అంజలి
విచిత్రసోదరులు	ద్వారకామాయి
ముత్యగుంతముద్దు	శ్రీనివాస
చిన్నరాజా	పద్మావతి

హిందీ

మైఆజాద్‌హూ	ఆరాధన
చేరీజంగ్	ఆనంద్
బద్‌నామ్	అజంతా
అగ్నిపథ్	సంతోష్
దాందీ	సప్న
మజ్‌బూర్	మిలన్
యుధ్	జమ్నుద్
రాత్‌కేఅంధేరేమే	రాజాడీలక్స్
మొహబ్బత్	శ్యామ్

ఇంగ్లీషు

మోడరన్‌టైమ్స్	సంగీత్70
బాటిల్‌క్రీక్‌బ్రాల్	సూర్య70

రంగారెడ్డిజిల్లాలో దోపిడీకిగురవుతున్న కార్మికులు

హైదరాబాద్, ఏప్రిల్ 18: రంగారెడ్డి జిల్లాలో అనేకప్రాంతాలలో అమాయక గ్రామీణ ప్రజానీకాన్ని, అధికారులు, స్వార్థపరులు దోపిడీ చేస్తున్నారని పరిగి, కులకచర్ల, దోమ, గండేడ్ మండలాల్లో తునికాకు కట్టకు 50 పైసలు ప్రభుత్వం ప్రకటించగా ఫారెస్ట్ అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి 25 పైసలు చెల్లిస్తున్నారని వందకట్టలకు అయిదు కట్టలను ఉచితంగా తీసుకుంటూ తునికాకు కార్మికులను దోపిడీ చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా ప్రజా విముక్తి సంఘం నాయకుడు శ్రీ సురేష్‌బాబు ఒక ప్రకటనలో ఆరోపించారు.

తాండూర్, వికారాబాద్, మర్పల్లి, పరిగి, చేవెళ్ల తాలూకాల్లో విషపూరిత క్లోరల్ హైడ్రేట్ కల్తీకల్లు అమ్ముతూ, నిరుపేద గ్రామీణుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పి.వి.ఎస్ ఆరోపించింది.

తమ్మాయిపల్లె, దోమ, అజంపేట, మైల్వార్ గ్రామాల్లో పెత్తందార్లు పేద ప్రజల భూములలో అక్రమంగా సాగుచేస్తున్నారని, రంగారెడ్డి జిల్లాలోని సుద్దగనుల్లో అతితక్కువ కూలీరేటు నిర్ణయించి కార్మికులను దోచుకొంటున్నారని, జిల్లాలో కల్తీకల్లు కాంట్రాక్టర్లు గనుల యజమానులు, ఫారెస్ట్ అధికారులు, తనికాకు వ్యాపారులు అవినీతి, అక్రమ కలాపాలను నిరమించుకోకపోతే అయా దోషులను గుర్తించినవారిని ప్రజా కోర్టులలో శిక్షించడం జరుగుతుందని ప్రజావిముక్తి సంఘం ఒక ప్రకటనలో హెచ్చరించింది.

మైనారిటీల ఇళ్లపట్టాలకై చైర్మన్ సత్యాగ్రహం

ఆదోని, ఏప్రిల్ 18: కర్నూలు జిల్లాలో మైనారిటీల సంక్షేమం దృష్ట్యా వారికి ఇంటిపట్టాలు ఇవ్వాలని, షాదీఖానాలు నిర్మించాలని ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ మసాల ఈరన్న సోమవారంనాడు ఆదోని ఆర్.డి.ఒ కార్యాలయంముందు సత్యాగ్రహం ప్రారంభించారు.

ఆయనకు మద్దతుగా ముస్లిం కాంగ్రెస్ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ సభ్యులు, ముస్లిం స్త్రీలు సత్యాగ్రహ శిబిరంలో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సత్యాగ్రహ కార్యక్రమాలు సాయంత్రం అయిదు గంటల వరకూ సాగింది.

జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులలో 90 శాతం వరకు పేదవారని, ఆదోని ఎమ్మిగనూరు, కర్నూలు మున్సిపాలిటీలలో ఉన్న ముస్లిం సోదరులు దాదాపు రెండు వేల కుటుంబాలవారికి ఇంటి పట్టాలు ఇచ్చి, రెండు షాదీఖానాలు నిర్మించాలని శ్రీ మసాల ఈరన్న విజ్ఞప్తి చేశారు.

వచ్చే రంజాన్ పండుగలోపల జిల్లాలోని అనేక ప్రాంతాలలో నివసిస్తున్న ముస్లిం సోదరులకు పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు.

దేవరకొండలో చుక్కనీరులేదు

దేవరకొండ, ఏప్రిల్ 18: నల్గొండ జిల్లా దేవరకొండ మండలంలో నీటిఎద్దడి తీవ్రంగా వుందని, మంచినీటికోసం గ్రామాల ప్రజానీకం కిలోమీటర్ల కొద్దీ వెళ్లి తెచ్చుకోవలసిన దుస్థితి ఎదురవుతోందని, మంచినీళ్లకుళాయిలనుండి నీరు ఒకటి, రెండు బిందెలు నింపుకోగానే కుళాయిలలో నీటి సరఫరా ఆగిపోతోందని, దీనికితోడు కరెంట్‌కోత ఎక్కువగావుందని ఆ ప్రాంతపుప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

వేసవి రాకముందే ఈ ప్రాంతంలో చెరువులు, బావులు ఎండిపోయాయని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. దేవరకొండ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న ఫ్లోరిన్ పీడిత గ్రామాలకు, శ్రీశైలం ఎడమకాలువ, అక్కంపల్లి రిజర్వాయర్ నీటిని సరఫరాచేసే ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్‌ధరల నిర్ణాయకసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: గ్యాస్‌దరలు నిర్ణయించే విషయమై "పారిశ్రామిక ధరల బ్యూరో" వైర్మన్ అధ్యక్షతన ప్రభుత్వం ఒకసంఘాన్ని నియమించిందని పెట్రోలియంశాఖ మంత్రి ఎం.ఎస్. గురుపాదస్వామి చెప్పారు.

లోక్‌సభలో మంగళవారం ఆయన ఒకప్రశ్నకు సమాధానమిస్తూ సముద్రంలో, భూమిపై దొరికే వాయువుకు 1987 జనవరిలో ప్రభుత్వం మొదటిసారిగా అమ్మకపుధరలను నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. ఈ ధరలపై రాయల్టీ, పన్నులు ఇతర లెవీ లేమీ ఉండవని మంత్రి చెప్పారు.

దేశంలోని ఈశాన్యప్రాంత ప్రజల అభివృద్ధి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంత వినియోగదారులకు గ్యాస్ ధరలను తగ్గించినట్లుకూడా మంత్రి చెప్పారు.

కృష్ణ, మహేష్‌బాబు

అన్నపూర్ణ స్టూడియోలో 'అన్న-తమ్ముడు' పాట చిత్రీకరణ!

ప్రజానటుడు కృష్ణ స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ, కథానాయకుడిగా నటిస్తున్న పద్మాలయా క్రియేటివ్స్ భారీ చిత్రం "అన్న-తమ్ముడు" కోసం హైదరాబాద్ అన్నపూర్ణా స్టూడియోలో నిర్మించిన సెట్‌లో...

"పుట్టు పుట్టు ఆ ఉగ్గుపట్టు
పుట్టినాక నీ పెగ్గు పట్టు"

అన్న పల్లవిగల వేటూరి గీతాన్ని చిత్రీకరించారు. కృష్ణ - మహేష్‌బాబు కలిసి స్టెప్స్ వేయటం ఈ పాటలో విశేషం. కృష్ణ, మహేష్‌బాబు, గౌతమి, గిరిబాబు, ప్రభాకరరెడ్డి, శ్రీనివాసరాజు, జీవా పాల్గొన్న ఈ పాట 'అన్న- తమ్ముడు' చిత్రంలో ఓ హైలెట్.

ఈ చిత్రాన్ని మేలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

కృష్ణ, మహేష్‌బాబు అన్నదమ్ములుగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమి నాయిక. కె. ఆర్. విజయ, గిరిబాబు, జి. వి. సోమయాజులు, అంజన, పృథ్వీరాజ్, సింహపురి సుధాకర్, విజయచందర్, రమణమూర్తి, జీవా, శ్రీనివాసరాజు, మధుబాబు, కుయిలీ ఇతర పాత్రలు ధరిస్తున్నారు.

కథ : సాయినాథ్, మాటలు : త్రిపురనేని మహారథి, పాటలు : వేటూరి, సీతారామశాస్త్రి, సంగీతం : రాజ్, కోటి, కెమేరా : పుష్పాల గోపీకృష్ణ, కళ : భాస్కరరాజు, డాన్స్ : శ్రీను, ఫైట్స్ : త్యాగరాజన్, స్టిల్స్ : పింజల శ్యామ్, మేకప్ ఛీఫ్ : సి. మాధవరావు, ప్రొడక్షన్ కంట్రోలర్: జి. సత్యనారాయణరాజు, ప్రొడక్షన్ : వెంకట్రావు, పి. వర్మ, నిర్వహణ : జి. హనుమంతరావు, జి. అదిశేషగిరిరావు, నిర్మాతలు : పద్మావతి, మంజుల, స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వం : కృష్ణ.

సినిమా

'పట్నం వచ్చిన చిన్నోడు'లో రూపిణి

'పట్నం వచ్చిన చిన్నోడు' పూర్తి

యువ కథానాయకుడు రఘువరేంద్ర రాజబిడ్డ మూవీ పిక్చర్స్ 'పట్నం వచ్చిన చిన్నోడు' డబ్బింగు, మిక్సింగు కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.

ఈ కుటుంబ కథా చిత్రంలో చిత్ర కథానాయకుడు రఘు నేటి యువతీ యువకుల మనస్తత్వాలకు అతి దగ్గరగానున్న సహజ పాత్రలో నటించడం ఒక విశేషం.

మేలో విడుదలయ్యే ఈ వర్ణ చిత్రంలో రఘు, రూపిణి, వై. విజయ, డిస్కో శాంతి, సి. ఐ. డి. శకుంతల ముఖ్య తారాతోరణం.

రాజశ్రీ రచన చేస్తున్న ఈ వర్ణ చిత్రానికి సంగీతం: శంకర్ గణేష్, కెమెరా: బాబు, ఎడిటింగ్: డి. వెంకటరత్నం ముఖ్య సాంకేతిక వర్గం.

టి. యస్. కృష్ణకుమార్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నెరపిన ఈ చిత్రానికి అంగర శ్రీనివాస్ నిర్మాత.

- బి. ఎ. రాజు

కాపునాడుపార్టీ ఏర్పాటుఆలోచనలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18: కాపునాడు రాజకీయపార్టీని స్థాపించే ఆలోచన ఏమి లేదని రాష్ట్ర కాపు, తెలగ, బలిజ ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మిరియాల వెంకటరావు చెప్పారు. కాపునాడు రాజకీయపార్టీ స్థాపిస్తున్నట్లు వచ్చిన వార్తలలో వాస్తవంలేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తరతరాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఈ తెగలకు అన్యాయం జరిగిందని, రాజకీయ న్యాయంకోసం పోరాడుటమే కాపునాడు లక్ష్యంగా పెట్టుకుందని ఆయన స్పష్టం చేశారు. కాపునాడులో అన్ని రాజకీయపార్టీల వారున్నారని తమ కులానికి జరుగుతున్న అన్యాయం విషయంలో వారంతా ఏకాభిప్రాయంగా ఉన్నారని ఆయన చెప్పారు. కాపులను వెనుకబడిన తరగతులలో చేర్చాలని అనేక సంవత్సరాలుగా తాము డిమాండ్ చేస్తున్నామని, గత ప్రభుత్వహయాంలో కూడా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావును కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యమని ఆయన చెప్పారు.

కమీషన్‌కై డిమాండ్

కాపుకులంలోవున్న సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితిని అంచనా వేయడానికి రాష్ట్రప్రభుత్వం ఒక కమీషన్‌ను నియమించాలని శ్రీ వెంకట్రావ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కాపునాడు సమావేశం రేపు నెల 29వ తేదీన అనకాపల్లిలో జరుగుతుందని, ఈ సమావేశానికి శ్రీ దాసరినారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన చెప్పారు.

21న తిరుపతిలో 'గంగ'పై చర్చలు

తిరుపతి, ఏప్రిల్ 18:(నవవార్త) : ఏళ్ళుగా వివాదాస్పదంగా ఉన్న తెలుగుగంగపై చర్చలు జరిపేందుకు ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల ముఖ్యమంత్రులు ఈ నెల 21, 22 తేదీలలో తిరుమల చేరుకుంటున్నారు అని దేవస్థాన ఇ.ఓ. శ్రీ ఎం.వి.ఎస్. ప్రసాదరావు తెలిపారు.

ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఈ నెల 21 ఉదయానికి తిరుమల చేరుకుంటారు.

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి కళ్యాణకట్ట అదనపు భవనాలకి, ఆలయంలో అగ్నిప్రమాదం సంభవిస్తే తక్షణం అర్పివేసే నూతన యంత్రానికి ప్రారంభోత్సవం చేస్తారు.

మంత్రులు శ్రీ ఆర్. వెంగా రెడ్డి, శ్రీ శ్రీనివాసులురెడ్డి కూడా తిరుమల చేరుకుంటారు.

ముఖ్యమంత్రి చెర్లోపల్లిలో రు. 40 లక్షల వ్యయంతో నిర్మించిన 334 గృహాలనీకి, ముంగిలిపట్టు కొత్తపల్లి వద్ద రు. 3.96 లక్షల వ్యయంతో నిర్మించిన 46 గృహాలకు ప్రారంభోత్సవం చేస్తారని కలెక్టరు తెలిపారు.

ఎన్.ఐ.ఆర్.డి డైరెక్టర్‌గా శంకర్

హైదరాబాద్, ఏప్రిల్ 18: జాతీయగ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి) డైరెక్టర్ జనరల్‌గా శ్రీ టి.ఎల్. శంకర్ నేడు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు శ్రీ శంకర్ రాష్ట్రవిద్యుత్‌బోర్డు అధ్యక్షులుగాను, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ డైరెక్టర్‌గాను కొనసాగారు.

త్రిపురలో జిల్లా కౌన్సిళ్ళకుఎన్నికలు

అగర్తలా, ఏప్రిల్ 18: జిల్లా కౌన్సిళ్ళలోని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన 30 మంది సభ్యుల పదవీకాలం జూలై 19వ తేదీతో ముగియనున్నదని, పాటికి ఎన్నికలు జరుపుతామని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ రంజన్ మజుందార్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను వాయిదా వేసే ప్రశ్నేలేదని గిరిజనులకు ఉన్న ఆర్థిక, సమాజికహక్కు అదనీ ఆయన అన్నారు.

రాష్ట్రంలో గిరిజన ప్రాంతం 2/3 వంతు వుందనీ, రాష్ట్రజనాభాలో గిరిజనులు 76 శాతం అనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "జూలై 15వ తేదీ ఎన్నికలు జరుపుతాం" అని ఆయన అన్నారు.

త్రిపుర ఉపజాతి యువసమితికూడా ఎన్నికలలో కలిసివస్తుంది. ఈ ఎన్నికలలో దేశము సమితికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. "ఎన్నికలకు సంబంధించి ఇంతవరకూ ఒక ఒప్పందంకూడా కుదరలేదు. ఉమ్మడి చర్చలు జరిపి ఒక నిర్ణయం గైకొంటాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

త్రిపుర ఉపజాతిసమితి 21 సీట్లు కోరుతున్నది. 1985లో జరిగిన ఎన్నికలలో 18 సీట్లకు పోటీ చేసిన సమితి 10 సీట్లను కైవసం చేసుకున్నది. 30 మంది సభ్యులలో ఇద్దరిని రాష్ట్రప్రభుత్వం నామినేట్ చేస్తుంది. సిపిఐ(ఎం) పార్టీ జూలై 19వ తేదీన ఎన్నికలు జరిపించమని కోరుతున్నది. ఆ పార్టీకి ప్రస్తుతం కౌన్సిల్స్‌లో 16 మంది సభ్యులు ఉన్నారు.

సోవియట్‌లోకూడా ఇకపన్నుపోటు

మాస్కో, ఏప్రిల్ 18: సోవియట్ యూనియన్ ఆర్థిక వ్యవస్థలో ఇప్పటివరకు పన్నుల విధానం లేదు. టర్నోవర్‌పైన పన్ను ఇంతకు ముందు ఉన్నా, దానిని పన్నుగా పరిగణించడానికి వీలులేదు. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఆడమ్‌స్మిత్ నిర్వచనం ప్రకారం కూడా ఇది పన్నుగా ప్రకటించడానికి వీలులేదు. చాలా మంది ఆర్థిక నిపుణులు వినియోగదారుల కొనుగోలు చేసే వస్తువుల ధరలపై సర్‌చార్జి వేయాలని ఆలోచిస్తున్నారు.

ప్రభుత్వంవద్ద ముందు పెట్టుబడికోసం తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించడాన్ని కూడా ఇక్కడ పన్నుగా భావిస్తారు. కానీ ఇది కూడా పన్ను కాదు. పరిశ్రమదారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు ప్రభుత్వం పెట్టిన పెట్టుబడిని సంవత్సరానికి మూడునుండి ఎనిమిదిశాతం చొరకు తిరిగి ప్రభుత్వం వసూలు చేస్తుంది.

గతంలో ఒక ఫ్యాక్టరీ పొందిన లాభాలను ప్రభుత్వం నయాపైసతోసహా తీసుకునేది. కానీ ప్రస్తుతం అదే ప్రభుత్వం సంస్థలు, పరిశ్రమల ఆదాయాన్ని, లాభాలను స్వయం సమృద్ధికోసమే వినియోగించుకోవాలని ఆ సంస్థ ఉన్నతాధికారుల అనుమతిలేనిదే ఒక్కపైసకూడ ఉత్పత్తి దారుల వినియోగించుకునే హక్కులేదని తెలియజేసింది.

ఈ విధానాన్ని త్వరలోనే రద్దుచేసే సూచనలున్నాయి. 1989 డిసెంబర్‌లో జరిగిన ప్రజాప్రతినిధుల రెండవ మహాసభలో ఆర్థిక పునరుద్ధరణ కార్యక్రమాన్ని 1991 నుండి ప్రారంభిస్తామని సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రి నికోలయ్ రైజ్‌కోవ్ తెలిపారు. నూతన పన్నుల విధానం మంచి ఫలితాలనిస్తుందని, దుబారా ఖర్చును, మేనేజిమెంట్‌లో వుండే లోపాలను తొలగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల సోవియట్ పార్లమెంటులో పన్నుల చెల్లింపులో అందరూ సమానులే అనే విషయాన్ని చర్చించారు. నూతన పన్నుల విధానంలో ఇది ముఖ్యమైన విషయం.

ప్రతి ప్రత్యేకమైన పరిశ్రమ లాభాలపైన ఆధారపడి ధరలు పెంచడం, మోసం చేయడంలాంటి చిట్కాలు దీని ద్వారా మటుమాయమవుతాయి.

ఈ విధానంవలన ఉత్పత్తిదారులకు ఎవరికీ ఎటువంటి మినహాయింపులు వుండవుకానీ దీనిలో కూడ సడలింపు వున్నది. ప్రజలకు ఉపయోగపడేవి ఎగుమతి ప్రాధాన్యత కలిగినది సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే కంపెనీలకు పన్నుల రాయితీలు కల్పించారు.

కొన్ని సంస్థలు తమ లాభాలలో 30 శాతంకంటే ఎక్కువ చెల్లించరాదని కూడ ఈ విధానంలో చేర్పడం జరిగింది. మొత్తం పెట్టుబడిలో 11 వేల రూబుళ్ళు నష్టపోయినవారికి ఈ మినహాయింపు వుంటుంది.

అన్ని పన్నులపైన 60 శాతం సీలింగ్ విధిస్తారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులలో, ఆర్థిక సమస్యలవలన 57 శాతం కంటె తక్కువ పన్నులు వసూలు చేయకూడదని సోవియట్ యూనియన్ ఆర్థికశాఖ ముఖ్యాధికారి వ్లాదిమిర్ గ్రిబోవ్ చెప్పారు.

ఒకే రకమైన పన్నుల విధానం ద్వారా సహకార వ్యాపార రంగంపై చేసిన లెవీ సమస్య పరిష్కారం కాగలదు. ఇటీవల స్థానిక ప్రభుత్వ సమితిలు క్షమాగుణంతో లెవీని ఎత్తివేశాయి. నూతన పన్నుల విధానం రెండుసార్లు చెల్లించే ఆదాయం పన్నును రద్దుచేస్తుందని ఆశిస్తున్నారు. రష్యాలో వ్యక్తిగతంగా సామూహికంగా ఆదాయం పన్ను వసూలు చేస్తున్నారు.

భూస్వామ్యవ్యవస్థసమసిపోయేవరకూరిజర్వేషన్లు

కరీంనగర్, ఏప్రిల్ 18: గత ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో 18,500 ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసిందని 31,600 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల పొందారని 28 వేల ఎకరాల భూమి ఎస్.సి., ఎస్.టి.లకు పంపిణీ చేయడం జరిగిందని కరీంనగర్ జిల్ల



ప్రజాస్వామ్యంలో పౌరహక్కులపై ప్రసంగిస్తున్న ఎ.పి.సి.ఎల్.సి అధ్యక్షుడు డాక్టర్ కన్నాభిరాన్. డాక్టర్ బాలగోపాల్, శ్రీ ఐలయ్యలను చూడవచ్చు.

నల్లచట్టాల కోరలుపీకండి!

హైదరాబాద్, ఏప్రిల్ 18: గత 20 ఏండ్లుగా ప్రజాస్వామిక హక్కులు మృగ్యమై ప్రజలు దారుణ దమన కాండకు, రాక్షస చట్టాల అణచివేతకు గురవుతున్నారని, రాజ్యాంగంలో వున్న హక్కులకోసం, పౌరహక్కుల రక్షణ కోసం ప్రజాస్వామిక వాదులంతా కలిసికట్టుగా పోరాడాలని ప్రముఖ న్యాయవాది, పౌరహక్కుల సంఘం నాయకులు శ్రీ కన్నాభిరాన్ పిలుపునిచ్చారు. మంగళ హారంనాడు సెక్రెటేరియట్ వద్ద జరిగిన పోరాటసమితి బహిరంగ సభకు శ్రీ కన్నాభిరాన్ అధ్యక్షత వహించారు.

గత నవంబర్‌లో జరిగిన లోక్ సభ, శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వాలు [illegible] అధికారంలోనికి రాక ముందు ఆయా పార్టీలు ప్రజాస్వామిక హక్కుల పునరుద్ధరణకోసం పాటుపడ తామని వాగ్దానం చేసినాయని ఆయన అన్నారు. పౌరహక్కుల సంఘాలు, ఇతర ప్రజానసంఘాలన్ని కలిసి ప్రజాస్వామిక హక్కులను రక్షించుకోవటానికి పోరాట సమితిని ఏర్పరుచుకున్నాయని, రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించాక తమ పాటిని అమలుచేసి, నిజాయితీని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలమీదనే వున్నదని శ్రీ కన్నాభిరాన్ అన్నారు.

దేశంలో అణచివేత దుర్మార్గాలు రాజ్యమేలినంతవరకు ప్రజా ఉద్యమాలు అవసరమవుతాయని, అందులో భాగంగానే పౌరహక్కుల ఉద్యమంకూడ ప్రజా పోరాటాలలో భాగంగా అజేయంగా ముందుకు పోతుందని ఒ.పి.డి.ఆర్ నాయకులు శ్రీ భాస్కరరావు అన్నారు.

సి.పి.ఐ (ఎం.ఎల్) శాసనసభ్యులు శ్రీ ఎన్.వి.కృష్ణయ్య మాట్లాడుతూ నేటి శాంతి భద్రతల సమస్యకు కారణం నక్సలైట్ల సమస్యకాదని నిరుద్యోగం, నిరక్షరాస్యత, దారిద్ర్యాన్ని పెంచిపోషిస్తున్న పాలకవర్గాలే శాంతిభద్రతలకు మూలకారణమని అన్నారు.

భూసంస్కరణలు అమలు చేస్తానంటున్న ప్రభుత్వం, మంత్రివర్గాలలో వేలాది ఎకరాలు వున్న భూస్వాములను మంత్రులుగా నేర్చుకొని వారికి అండనిస్తుందని ఆయన అన్నారు.

నక్సలైట్ల ప్రజాజీవనంలో కలవాలని, పోలీసు నిర్బంధం వుండదని మాయ మాటలు చెప్పుతున్న చెన్నారెడ్డి పోలీస్ బడ్జెట్‌ను పెంచాడని ఎన్టీఆర్ ప్రభుత్వం గత సంవత్సరం పోలీస్ బడ్జెట్‌కు 213 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం 243 కోట్లు కేటాయించారని, ఇది చెన్నారెడ్డి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు.

గిరిజనుల సంక్షేమానికి పాటు పడతామని వారి భూములు వారికి దక్కేటట్లు చేస్తామంటున్న చెన్నారెడ్డి అడవి ప్రాంతాలలో వందల, వేల ఎకరాలు కలిగిన భూస్వాములను ఏమీ చేయలేకపోతున్నాడని ఆయన అన్నారు. ఇటువంటి ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకపోవడం మూలంగానే ఉద్యమాలు వస్తున్నాయని, ఈ దోపిడీ, దమనకాండ, దౌర్జన్యాల ఉన్మాంతవరకు పోరాటాలు తప్పవని, ఆయన మాట్లాడారు.

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల హత్యాకాండను, వేర్పాటువాదోరణులను ప్రచారం చేయడానికి, అణచడానికి ప్రభుత్వం ఎంత శ్రద్ధ అయితే చూపుతున్నదో, ఆ సమస్యకు మూలాన్ని కనుగొని పరిష్కారం చేయడంలో ఇసుమంతైన ప్రయత్నం చేయటంలేదని పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ. బాలగోపాల్ అన్నారు. యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను, ఉద్యమాలను ప్రక్కదార్లు పట్టించడానికి పాక్, భారత్ ప్రభుత్వాలు రెండూ పోటీ పడుతున్నాయని ఆయన అన్నారు. కనీసం రాజ్యాంగంలో వున్న ప్రజాస్వామిక చట్టాలను అమలు చేయటంలేదని, ఏ నేరంచేయని ప్రజలను హింసిస్తున్న ప్రభుత్వం, పోలీసులు, ఎన్‌కౌంటర్లపేరిట హత్యలు చేస్తున్న పోలీసులను రక్షించటానికి నానాతంటాలు పడుతున్నదని, ఎవరినైన ప్రజాస్వామికంగా చట్టాల ద్వారానే శిక్షించాలని తాము డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

43 సంవత్సరాల స్వతంత్రం వేదలకు ఒరగబెట్టింది ఏమీలేదని, ధనికుల సేవ జేయడానికే ఇది పనికొస్తుందని శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్య అన్నారు.

బతుకమ్మకుంట, ఎల్లారెడ్డిపేటలలో మహిళలను మానభంగంచేసిన పోలీసులను ఈ ప్రభుత్వం ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. పోలీసుల అత్యాచారాలు పెరిగిపోతున్న ఈ తరుణంలో పోరాటసమితి ఏర్పడడం ఎంతో సరియైనదని ఆయన అన్నారు.

ఎఫ్.డి.ఆర్ నాయకులు శ్రీ అయిలయ్య ప్రసంగిస్తూ, ప్రభుత్వ నిర్బంధానికి ప్రజాస్వామిక హక్కుల ఉద్యమమే పరిష్కారమని, అణిగివున్నంత కాలం తొక్కిపెడతారని, శిరమెత్తి నిలబడి పిడికిలి బిగిస్తే తప్ప ప్రభుత్వాలు లొంగవని అన్నారు.

ఇప్పుడు అమలులో వున్న కనీస ప్రజాస్వామిక చట్టాలైన భిక్షమెత్తుకున్నవి కాదని, పోరాడి సాధించుకున్నవేనని ఆయన చెప్పారు.

చివరగా పౌరహక్కుల పోరాట సమితి కన్వీనర్ శ్రీ బొజ్జా తారకం మాట్లాడుతూ, పౌరహక్కుల ఉద్యమనాయకులు అమరుడు శ్రీ రామనాథంకు జోహార్లర్పించారు. ఈ దేశంలో వున్న పోలీసులు, ప్రభుత్వాలు కోర్టులు ప్రజలవి కావని అన్నారు. వాటిపైన వున్న భ్రమలను విడనాడి ఉద్యమాలలో ప్రజలంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు.

బహిరంగసభకు ముందు 4 వేల మంది పోరాటసమితి కార్యకర్తలు నగర వీధులలో బ్రహ్మాండమైన ప్రదర్శన నిర్వహించారు. "ఎన్‌కౌంటర్లన్నీ పోలీసుల హత్యలే", "నేరస్థులెవరైన చట్టపరంగా శిక్షించాలి", "నల్లచట్టాలను ఎత్తివేయాలి"వంటి నినాదాలతో ఇందిరా పార్కునుండి ప్రారంభమైన ఊరేగింపు అశోక్‌నగర్, క్రాస్‌రోడ్స్, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్, హైదర్‌గూడా, బషీర్‌బాగ్, లిబర్టీలమీదుగా సెక్రటేరియట్ చేరింది.

ప్రజలకు పౌరహక్కుల పోరాటసమితి పిలుపు

ఇజ్రాయిల్ దాడికి ఇరాక్ సిద్ధం

బాగ్దాద్, ఏప్రిల్ 18: ఇజ్రాయిల్ జరిపే అణ్వాయుధాలదాడిని, ఎటువంటి ఆదేశాల కోసం ఎదురు చూడకుండా రసాయనిక ఆయుధాలతో ఎదుర్కోవలసిందిగా ఇరాక్ అధ్యక్షుడు సద్దామ్‌హుస్సేన్ కమాండర్లకు సూచించారు.

గతవారం అమెరికా సెనెట్ రిపబ్లికన్ నాయకుడు బాబ్ డోలె నాయకత్వంలోని ఆరుగురు సెనెట్ సభ్యులతో జరిపిన సంభాషణలలో సద్దామ్ ఈ విషయం బహిర్గతం చేసినట్లు వివిధ వార్తాపత్రికలు, ఇరాక్ వార్తాసంస్థ పేర్కొన్నాయి.

సంభాషణల అనంతరం గతవారం అమెరికాకు తిరిగివచ్చిన డోలేగాని, ఇతర సభ్యులు గాని ఈ విషయంపై వెంటనే ఎటువంటి వ్యాఖ్యానాలు చేయలేదు. అణుబాంబులకంటే రసాయనికి ఆయుధాలు అత్యంత ప్రమాదకరమైనవని చెబుతూ ఈ రసాయనికి ఆయుధాలను జెనీవా నిషేధించిందని ఈ నిషేధపత్రంపై ఇరాక్ కూడా సంతకం చేసిందని డా. లే తెలిపారు. "ఇంతకు ముందు చేసిన ప్రకటనలే నేను పునరుద్ఘాటిస్తాను ఇజ్రాయిల్ మాపై దాడి చేసినట్లయితే మేము దానిని తిప్పికొడతాం నేను చేసిన ఈ ప్రకటనపై ఎప్పటికీ క్షమాపణ చెప్పుకోవలసిన అవసరం లేదు" అని సద్దామ్ అన్నారు.

కృష్ణదేవాలయాల అమ్మకానికి కోర్టుఅవరోధం

వాషింగ్టన్, ఏప్రిల్ 18: అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘానికి చెందిన ఐదు దేవాలయాల అమ్మకాన్ని నిలువుదల చేయవలసిందిగా అమెరికా సుప్రీంకోర్టు ఆదేశించింది. కోర్టు ఈ మేరకు సోమవారం స్టే మంజూరు చేసింది. ఈ పిటిషన్‌ను వచ్చేనెలలో విచారిస్తారని భావిస్తున్నారు.

కృష్ణచైతన్య సంఘానికి చెందిన ఒక వ్యక్తి మాట్లాడుతూ కాలిఫోర్నియా కోర్టు కొనుగోలుకు అనుమతించిందని తెలిపారు. కృష్ణభక్తిలో విశ్వాసమున్న ఒక సభ్యురాలి తల్లి ఐదు మిలియన్ డాలర్లకు ఈ దేవాలయాన్ని కొనుగోలుచేయటానికి నిశ్చయించుకుంది. 1974లో ఈమె కూతురు కృష్ణచైతన్య సంఘంలో చేరటానికి ఇల్లు విడిచి వెళ్లిపోయింది.

లాస్‌ఎంజిల్స్, న్యూయార్క్, సాన్ డైగో, లాగ్నోబీచ్, న్యూఓర్లియన్స్ లో ఈ దేవాలయాలు ఉన్నాయి.

దిగువకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ పురావస్తుశాఖకు ఎదురుగా సభ్యులు 24 గంటలపాటు జాగరణ చేసి ప్రార్థనలు జరిపారు.

ఢిల్లీలో 'హైడ్ పార్క్'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నివసించే రాక్ నివాస్ మినీ 'హైడ్‌పార్క్'గా మారుతోంది. రోజులో పగలుగాని, రాత్రికాని ఎప్పుడు చూసినా 10 లేక 12 మంది వ్యక్తులు అక్కడ టెంట్ వేసి కనిపిస్తారు. వారు వ్యక్తిగత సమస్యలకోసంకాని, సంస్థాపరమైన డిమాండ్ల కోసం కాని అక్కడ మకాం చేసిన వారే. తమకు న్యాయం చెయ్యాలనో, నిరసన ప్రదర్శనో సాధారణంగా దీనికి కారణమవుతుంది.

సమస్యలకు కనుచూపుమేరలో పరిష్కారం కనబడకపోవడంతో కొన్నిసార్లు టెంట్లు నేలల తరబడి బోర్లులు మారకుండా యథాతథంగా ఉంటున్నాయి. ఢిల్లీ అభివృద్ధి సంస్థ (డి.డి.ఎ.) కొన్ని స్థలాలు ఖాళీచేయించడంవల్ల తమకు అన్యాయం జరిగిందంటూ పరిష్కారం కోసం ఫిబ్రవరి 14న టెంట్ వేశారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. ఈ సంవత్సరం ఇంత సుదీర్ఘకాలం ఉన్న టెంట్ ఇదే.

తమను డి.డి.ఎ ఖాళీ చేయించిన స్థానంలో టెంట్లు వేయించుకోనివ్వాలని, రేషన్‌కార్డులివ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. సుమారు 200 మంది ఉన్న ఈ బృందంలో మహిళలు, పిల్లలుకూడా ఉన్నారు. ఈ రెండు నెలల కాలంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ అర్జున్‌సింగ్ తమను ఒక్కసారి మాత్రమే చూసి తమ మొర ఆలకించారని ఆందోళన చేస్తున్న గుడిసెవాసులు చెప్పారు.

డి.డి.ఎ ధృవీకరిస్తే తప్ప తాము చెప్పిన వాస్తవాలనుకూడా అంగీకరించడానికి అర్జున్‌సింగ్ సిద్ధంగా లేరని వారు ఆరోపించారు. ఈ విషయంలో విలన్‌పాత్ర వహించిన డి.డి.ఎ. పిటిని ఎలా ధృవీకరిస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఆదేశాల మేరకు రేషన్ కార్డులు జారీ చేసే ముందు ఈ తొలగింపు జరిగిందని వారు ఆరోపిస్తుండగా ఖాళీ చేయించడానికి 15 రోజుల ముందు మాత్రమే ఈ గుడిసెలు వెలిసాయని డి.డి.ఎ. అధికారులు అంటున్నారు.

ఢిల్లీ పాలనా విభాగానికి చెందిన సీటీ, పంటపనివారు వారం రోజులుగా ఇక్కడ ధర్నా చేస్తున్నారు. వీరు ఢిల్లీ పోలీసు విభాగం క్రిందికి వస్తారు. ఖాకీదుస్తులు ధరించే పోలీసుల నిబంధనలు తమనెత్తిన రుద్దవద్దని వారు డిమాండ్ చేస్తున్నారు. ధర్నా చేస్తున్న వందమందికీ లెఫ్టినెంట్ గవర్నర్ దర్శనం ఒక్కసారికూడా కలగలేదు.

క్రొత్తగా అమలుచేస్తున్న వాహనపన్నుపై ఆటో రిక్షా డ్రైవర్ల సంఘర్షణ సమితి ఇక్కడ ఆందోళన చేస్తూ మరో టెంట్ వేసింది. క్రొత్తగా విధిస్తున్న 'కాలుష్యపన్ను' ను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా ప్రయాణీకులను తీసుకువెళ్లడానికి నిరాకరించినప్పుడు తమ ఆటోలను సీజ్ చేయడం కూడా మానివేయాలని కోరుతున్నారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యేవరకు నిరవధిక కర్ఫ్యూ కొనసాగిస్తామని ఆమరణనిరాహారదీక్ష చేస్తున్న సమితి ప్రధానకార్యదర్శి శ్రీ సోమ్‌నాథ్ చెప్పారు.

బోట్స్ క్లబ్ వద్ద నిరసనలు, ధర్నాలు చేయడానికి అధికారులు అనుమతించడంలేదు. అందువల్ల రాజ్ నివాస్‌లాన్స్ వీటి కేంద్రమయిందని అక్కడ ఆందోళనకు పూనుకొన్న అనేకమంది చెప్పారు. బోట్స్ క్లబ్ వద్ద ప్రదర్శనలపై గత సంవత్సరంలో విధించిన బ్యాన్‌ను కొన్ని రాజకీయ, స్వచ్ఛంద సంస్థల నిరసనతో ఎత్తివేశారు.

ఎన్నికల్లోగెలిచినాఏకీకరణకుజాప్యం

హేంబర్గ్, ఏప్రిల్ 18: తూర్పుజర్మనీ ఎన్నికలలో క్రిస్టియన్ ప్రజాస్వామ్య సంఘటన విజయం, పశ్చిమజర్మనీ అధ్యక్షులు హెల్ముట్ కోల్ జర్మనీ ఏకీకరణవిధానానికి వేసిన ఓటు మాత్రమేనని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

హెల్ముట్‌కోల్ ఫిబ్రవరిలో తూర్పు జర్మనీ పర్యటన సందర్భంగా జర్మనీ ఏకీకరణ గురించి సూచనప్రాయంగా తెలియచేశాడు. ఆ తర్వాతనే ఈ ఎన్నికలు జరిగాయి.

తూర్పుయూరప్ దేశాలలో రాజకీయ మార్పులు వేగంగా జరుగుతున్న ఈ సమయంలో ఏకీకరణ మంచిదికాదని, దానిని ఇప్పుడే తొందరపడాల్సిన అవసరంలేదని ఆయన తర్వాత తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు.

డిసెంబర్ 2న ఐక్యజర్మనీఎన్నికలు నిర్వహించాలని మొదట అనుకున్నా తర్వాత కోల్ తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు. దానిని 1991 చివరికి వాయిదా వేసుకున్నారు.

అంతేకాకుండా ఎస్.పి.డి కనుక ఐక్యజర్మనీఎన్నికలలో విజయం సాధిస్తే ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రమాదాన్నెదుర్కోవాల్సివస్తుందని కోల్ సలహాదారులు పేర్కొన్నారు.

పశ్చిమజర్మనీలో ఎన్నికలు జరిగిన తర్వాతనే జర్మన్ డెమొక్రాటిక్ [illegible] క్‌లో ఐక్యజర్మనీకోసం ఎ[illegible] చాలని సి.ఎస్.యు. [illegible] చైర్మన్ వోల్ఫగాంగ్ బోట్స్ చెప్పారు.

సంయుక్త ఐక్యజర్మనీ ఎన్నికలు 1994 చివరిలో జరగాలని ఆయన అన్నారు.

ప్రజలలోచైతన్యమే నాలక్ష్యం:స్వామీజీ

హైదరాబాద్, ఏప్రిల్ 18: అణచివేతకు, అన్యాయాలకు, ప్రజలు దూరంగా ఉండేటట్లు చూడడం, వారిలో చైతన్యం కలిగించడం తమ ధ్యేయమని శ్రీమాన్ భక్తి ప్రజ్ఞాన్ యతి మహారాజ్ ఉద్బోధించారు. 15 సాయంత్రం సిటీసెంట్రల్ లైబ్రరీలో జరిగిన సభలో స్వామీజీ వైష్ణవ ధర్మ ప్రచారానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. దైవబలంతోనే తాము సత్కార్యాలు సాధించగలుతున్నామని స్వామీజీ తమ సమాధానంలో పేర్కొన్నారు.

స్వామీజీకి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌వద్ద ఘనంగా స్వాగతం లభించింది. పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికారు. వేదపండితులు వేదపఠనం గావించారు. గౌడియ మఠం శాఖలు ఈ కార్యక్రమం నిర్వహించాయి.

మెకానికల్ అప్రెంటీస్ ఉద్యోగాలకు పరీక్షలు

రోడ్డు రవాణా సంస్థ మెకానికల్ అప్రెంటీస్ ఉద్యోగాలకు మే 6వ తేదీన విజయనగరం, విజయవాడ, నెల్లూరు, కడప, హైదరాబాద్, వరంగల్లులో లిఖితపరీక్షలు నిర్వహిస్తుంది. పోలీటెక్నిక్లు పంపామని చీఫ్ మేనేజర్ శ్రీ రామిరెడ్డి తెలిపారు.

ఆర్టీసీకండక్టర్ల వైఖరిపై సర్వే

ఎ.పి. రోడ్డు రవాణా సంస్థలో పెరిగిపోతున్న కండక్టర్ల సంఖ్య బాగా మించే కండక్టర్ల సంఖ్య బాగా గిపోతున్న దృష్ట్యా క్రమశిక్షణతోపాటు ఉద్యోగభద్రత తదితర అంశాలు గురించి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పరిశీలించి కండక్టర్ల వైఖరిపై సర్వే నిర్వహిస్తుంది.

చీఫ్‌మేనేజర్ శ్రీ కె.వి. రామిరెడ్డి ఈ విషయం వెల్లడిస్తూ ఈ కన్సల్టెన్సీ సంస్థ అధికారులు వివిధ డిపోలు సందర్శిస్తారని చెప్పారు.

పసుపుపచ్చకార్డులపై బియ్యం ఇవ్వాలి

"పౌరుల వినిమయదారుల మండలి" ఆధ్వర్యాన 12 మంది సభ్యుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి పౌరసరఫరాల మంత్రి శ్రీ ముద్రగడపద్మనాభం, రెవెన్యూమంత్రి శ్రీ సమరసింహారెడ్డిలను కలుసుకొని పసుపుపచ్చ కార్డులపై బియ్యం కిలో 1కి రూ. 3-50 పైసలకు అమ్మాలని కోరింది.

ఒక కార్డుపై 50 కిలోల వరకు ఇవ్వాలని, అలా చేస్తే మధ్యతరగతి కుటుంబాలకు [illegible] యోజనం చేకూరగలదని [illegible] అన్నారు. [illegible] కోటా పెంచవలసిందిగా కోరారు. 15 రోజులోగా పసుపుపచ్చ కార్డులపై బియ్యం ఇవ్వనిపక్షంలో ఆందోళన సాగించాలని, నిరాహారదీక్ష జరపాలని మండలి తీర్మానించింది.

'సీమ' సాగుకు విద్యుత్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 18: రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయానికి నిరంతరంగా ఆరుగంటల పాటు విద్యుత్‌ను సరఫరాచేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మంగళవారం సాయంత్రం శాసనసభ కమిటీహాలులో జరిగిన అఖిలపక్ష శాసనసభ్యుల సమావేశంలో ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి శ్రీ కె. రోశయ్య హామీ ఇచ్చారు.

విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో రైతులకు విద్యుత్ పంపిణీలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని సభ్యులు ఫిర్యాదుచేశారు.

13 గంటలపాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం బూటకమని అరగంటకో సారి ఆగిపోతున్నదని, విద్యుత్ కారణంగా గ్రామాలలో కక్షలు రగిలే ప్రమాదం వచ్చిందని వారు అన్నారు.

అనంతపురం జిల్లా పూర్తిగా చివరి ప్రాంతమైనందువల్ల ఎక్కువ విద్యుత్ ఇచ్చి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలని సహకారశాఖ మంత్రి శ్రీ దివాకర్‌రెడ్డి కోరారు. చిత్తూరు జిల్లా మరి చెనుకబడిన ప్రాంతమైనందువల్ల కనీసం 25 వేల పంపుసెట్లకైనా క్రొత్తగా విద్యుత్‌ను సరఫరాచేయాలని తెలుగుదేశం సభ్యుడు శ్రీ రామకృష్ణారెడ్డి కోరారు. శ్రీ రోశయ్య మాట్లాడుతూ తను రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించానని రాజమండ్రి ప్రాంతంలో మాత్రం సరఫరా నిరంతరంగా జరుగుతున్నదని చెప్పారు. జంటనగరాలలో కూడా కరెంట్ ఎప్పుడంటే అప్పుడుపోతున్నదని దీనిని సరిదిద్దవలసిఉందని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 18: ప్రభుత్వ విద్యా సంచాలకుల కార్యాలయంలో 17 వ తేదీన ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతినిధివర్గం చర్చలు జరిపింది. సుహృద్భావ వాతావరణంలో రెండు గంటలపాటు జరిపిన చర్చలలో ప్రభుత్వ శాఖలకు తమ సిఫార్సులను పంపించి సమస్యల పరిష్కారానికి సహాయ పడగలమని విద్యా సంచాలకులు హామీ ఇచ్చారు. హైదరాబాదు నగర పాఠశాలల అభివృద్ధికై తగు సూచనలు చేయడానికి నగర విద్యాశాఖాధికారులతో ఒక కమిటీ ఏర్పాటుకు కూడా నిర్ణయించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం షణ్ముఖ అధ్యక్షులు శ్రీ డి. సత్యనారాయణరాజు ప్రధాన కార్యదర్శి వి. సుజీవనరావు, ఎస్.ఎ. సలాంఖాన్, ఎం. ప్రసాదరావు, పి.వెంకటరత్నం, టి. సోమసుందరం, యం.హెచ్.ఎల్ కాంతారావు, ఎస్.వి. పార్వతీశ్వరశర్మ ఈ చర్చలలో పాల్గొన్నారు.

మూడోకేటగిరి ఉపాధ్యాయులలో పండితులు, అగ్రికల్చర్, క్రాఫ్ట్, ఆర్ట్ టీచర్లు, టి.ఎ.టి పరీక్షకు హాజరు కాకుండా రిటైరయిన, మరణించిన వారికి మినహాయింపు ఇవ్వటానికి రెండో కేటగిరి ఉపాధ్యాయులకు పరీక్షలు పూర్తి చేసుకోవటానికి ప్రస్తుతమున్న రెండు సంవత్సరాల కాలపరిమితిని 5సంవత్సరాలకు పెంచడానికి, ఎయిడెడ్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండుకు 12 శాతం వడ్డీ కల్పించడానికి ఈ చర్చలలో అంగీకరించారు.

అంతేకాక ఉన్నత పాఠశాలల ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయులకు అడిషనల్ ఛార్జి అలవెన్సుకు, ప్రౌఢమికోన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు రు. 25 అలవెన్సుకు, ఏప్రిల్ నెలకు పూర్వపులకాయిలు చెల్లించడానికి కూడా ఆమోదం తెలిపారు. ఇవి గాకుండా 10,15,22 సంవత్సరాల అడ్‌హాక్ ప్రమోషన్ స్కేళ్లలో ఉత్పన్నమయిన అసంబద్ధతను తొలగించేందుకు 500-800 స్కేలు ఉన్నవ్యాయామ ఉపాధ్యాయుల స్కేలు పరిమితిని 550-850 కి పెంచడానికి, ఓరియంటేషన్ పరీక్షలు నేటి వరకూ నిర్వహించని భాషా పండితులు మొదలైనవారికి ఉన్నత పదవులను ఇచ్చేందుకు సుముఖతను వ్యక్తం చేశారు.

నర్మదాప్రాజెక్టుకు ప్రపంచబ్యాంకు సహాయం20కోట్లు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 18: నర్మదాలోయ పర్యావరణ అభివృద్ధికి గాను 20 కోట్ల డాలర్లను ప్రపంచ బ్యాంకు భారతదేశానికి ఋణంగా అందించినట్టు సర్దార్ సరోవర్ నర్మదానిగమ్ చైర్మన్ నవల్ మెహతా తెలియచేశారు.



ఆకాశవాణి 19-4-90 గురువారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేవతాగీతం
6.10 భక్తిరంజని
7.15 ఉదయరాగిణి
8.30 కర్నాటకసంగీతం
11.40 చిత్రసీమ
మ. 12.15 కర్నాటకసంగీతం
సా. 5.30 జానపదగేయాలు
6.30 గ్రామసీమలు
రా. 7.15 ఇల్లువాకిలి
7.45 కర్నాటకసంగీతం
11.10 వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.15 యువవాణి(ఇంగ్లీషు)
8.00 యువవాణి(తెలుగు)
8.25 యువవాణి(ఉర్దూ)
సా. 5.30 ఉద్యోగార్యక్రమాలు
రా. 9.00 హిందీకార్యక్రమాలు
9.30 రైల్వేసమాచారం, నయీరంగ్-ఉద్యోగార్యక్రమాలు
10.30 వాతావరణసూచన